మీరే చదువరి.. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. ప్రపంచవ్యాప్త వార్తలు చదవండి...

# నేటి ఈవార్తలు

NETI EVARTHALU దినపత్రిక

మీరే విలేకరి.. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. మీ ప్రాంతంలోని వార్తలు పంపండి..

బుధవారం WEDNESDAY 21-1-2026 | జగిత్యాల JAGITIAL | పేజీలు: 8 PAGES:8 | వెల రూ.2.00 PRICE: 2.00 | సంపుటి: 1 Volume:1 | సంచిక: 202 Issue: 202

Published from Jagitial www.evarthalu.com

21 జనవరి 2026 - బుధవారం శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు మాఘ మాసం - శుక్లపక్షం సూర్యోదయం - ఉ. 6:53 సూర్యాస్తమయం - సా. 6:01 తిథి తదియ రా. 2:45౦ వరకు తరువాత చవితి సంస్కృత వారం సౌమ్య వాసరః నక్షత్రం ధనిష్ఠ మ. 1:47 వరకు తరువాత శతభిష యోగం వ్యతిపాత సా. 6:50 వరకు కరణం తైతుల మ. 2:45 వరకు గరజి రా. 2:45౦ వరకు వర్జ్యం రా. 9:18 నుండి రా. 10:56 వరకు దుర్ముహూర్తం మ. 12:05 నుండి మ. 12:49 వరకు రాహుకాలం మ. 12:27 నుండి మ. 1:50 వరకు యమగండం ఉ. 8:16 నుండి ఉ. 9:40 వరకు గుళికాకాలం ఉ. 11:03 నుండి మ. 12:27 వరకు బ్రహ్మముహూర్తం తె. 5:17 నుండి ఉ. 6:05 వరకు అమృత ఘడియలు లేదు అభిజిత్ ముహూర్తం లేదు గమనిక: "౦" అనగా మరుసటి రోజున

## 90 రోజుల ముందే టికెట్ల ధరల నిర్ణయం

### కోర్టుకు తెలీకుండా ఉత్తర్వులా?: హైకోర్టు

**సినిమా టికెట్ల రేట్ల పెంపుపై తీవ్ర ఆగ్రహం**

**సీవీ ఆనంద్‌పై ధిక్కరణ నోటీసులు జారీ**

హైదరాబాద్, జనవరి 20 (ఈవార్తలు): తెలంగాణలో సినిమా టికెట్ ధరల పెంపు వ్యవహారంపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ధరలు పెంచేందుకు ప్రభుత్వం కనీసం 90 రోజుల ముందే అనుమతులు ఇవ్వాల్సిందేనని ఆదేశించింది. విడుదలకు కొన్ని రోజుల ముందు హడావుడిగా ధరలు పెంచే పద్ధతికి చెక్ పడేలా కఠిన వైఖరి తీసుకుంది. మన శంకర వరప్రసాద్ గారు చిత్రానికి టికెట్ ధరల పెంపు అంశంలో రాష్ట్ర హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీవీ ఆనంద్ కు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. టికెట్ ధరల పెంపు తరువాయి 2 వ పేజీలో...



## చలాన్లపై వాహనదారులను ఇబ్బంది పెట్టొద్దు

### ట్రాఫిక్ పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు

వాహన చలాన్లపై ట్రాఫిక్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్ల కోసం వాహనదారులను బలవంతం చేయవద్దని తేల్చి చెప్పింది. వాహనాల తాళాలు లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదంది. స్వచ్ఛందంగా చెల్లిస్తేనే చలాన్లు వసూలు చేయాలని, లేకపోతే నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది.

హైదరాబాద్, జనవరి 20 (ఈవార్తలు): గత సంవత్సరం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి రూ.239.37 కోట్ల చలాన్లు విధించారు. ఇందులో వాహనాలను ఆపి ట్రాఫిక్ పోలీసులు విధించిన చలాన్లు 10,27,335 ఉండగా, ఈ-చలాన్లు 25,93,152 ఉన్నాయి. ఈ రెండు రకాల చలాన్ల మొత్తం విలువ రూ. 239.37 కోట్లు అని వార్షిక నివేదిక ద్వారా వెల్లడైంది. కొద్దిరోజుల క్రితం యూసుఫ్‌గూడలోని -2 వ పేజీలో...

# రేవంత్... నిన్ను వదలం

కాంగ్రెస్ ప్రభుత్వం తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తుందని మాజీ మంత్రి, బీఆరచవతీతీచస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన సిట్ నోటీసులు అంతా ట్రాష్ అని మండిపడ్డారు. సిట్ విచారణలో అడిగిందే అడుగుడు, సొల్లు పురాణం తప్ప మరేమి లేదని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు జారీ చేయడంతో హరీశ్ రావు మంగళవారం విచారణకు హాజరయ్యారు. దాదాపు 7 గంటలకు పైగా హరీశ్ రావును సిట్ అధికారులు ప్రశ్నించారు. అనంతరం సిట్ కార్యాలయం నుంచి హరీశ్ రావు తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు.



## దమ్ముంటే బొగ్గు స్కాంపై విచారణ చేపట్టు

**కావాలంటే అన్ని ఆధారాలు నేనే ఇస్తా**

**సిట్ విచారణలో అంతా సొల్లు పురాణం**

**నేనే సిట్ అధికారులకు 100 ప్రశ్నలు వేశా**

**రేవంత్ రెడ్డివి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలు**

**సీఎంపై మాజీమంత్రి హరీశ్ రావు ఫైర్**

హైదరాబాద్, జనవరి 20 (ఈవార్తలు): హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ... నిరాధార ఆరోపణలతో సిట్ నోటీసులు ఇచ్చారని ఆరోపించారు. 'విచారణ పేరుతో అడిగిందే అడిగారు.. అధికారులకు గంట, గంటకు బయటి నుంచి ఫోన్లు వచ్చాయి.. ఫోన్లు మాట్లాడుడు.. వచ్చి మళ్లీ ఏదో ఒకటి అడగటం.. ఆ ఫోన్‌లు వస్తే ముగ్గురు బయటికి పోయి వచ్చి మళ్లీ అడిగిందే అడుగుడు.. వారికి రేవంత్ రెడ్డి ఫోన్ చేశారో, సజ్జనార్ చేశారో నాకైతే తెలియదు. ఇదంతా అటెన్షన్ డైవర్షన్' అని హరీశ్ రావు ఆరోపించారు. తాను సైట్ విజిట్ పేరుతో రేవంత్ రెడ్డి తరువాయి 2 వ పేజీలో...



## కమలపీఠంపై నితిన్ నబిన్

**బీజేపీ 12వ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకరణ**

**సాధారణ కార్యకర్త కూడా అధ్యక్షుడు కాగలరు: మోదీ**

**దేశసేవ, ప్రజా సేవ లక్ష్యంగా బీజేపీ నిర్ణయాలు అని వెల్లడి**

### బంగారం-వెండి ధరలు

| | |
|---|---|
| బంగారం (గ్రాము-24 క్యారెట్స్): | రూ.14,978 |
| వెండి (గ్రాము): | రూ.340 |
| ప్లాటినం (గ్రాము): | రూ.6,832 |

## విచారణలకు భయపడం

### హరీశ్‌కు సిట్ నోటీసులపై కేటీఆర్

హైదరాబాద్, జనవరి 20 (ఈవార్తలు): హరీశ్ రావుకు సిట్ నోటీసులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం తెలంగాణ భవన్ లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ కేసు.. ఓ లొట్టపీసు కేసు అంటూ వ్యాఖ్యా నించారు. విచారణ, కమీషన్ల పేరుతో మా పార్టీని నేతల ను వేధిస్తున్నారని.. రాజకీయ వేధింపుల్లో భాగంగానే ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్ రావుకు నోటీసులు -2 వ పేజీలో...



## వెండి.. బంగారమాయెనే!

### ఒక్క రోజే 22 వేలు పెరుగుదల.. రూ.3,40,000కు చేరిన సిల్వర్




అసలే బంగారం కొనలేని పరిస్థితి తలెత్తగా, ఇప్పుడు వెండి కూడా అదే స్థాయి దూకుడును ప్రదర్శిస్తోంది. మంగళవారం ఒక్కరోజే హైదరాబాద్‌లో వెండి కిలో రూ.22,000 వేలు పెరిగి, రూ.3,40,000కు చేరింది.

హైదరాబాద్, జనవరి 20 (ఈవార్తలు): ఇంతవరకు వెండిని తక్కువ ధరకే కొనుగోలు చేసే అవకాశం ఉండగా, ఇప్పుడు అది కూడా అందని స్థాయికి చేరింది. రోజురోజుకూ పెరుగుతున్న డిమాండ్‌తో పాటు, సోలార్ ప్యానెల్స్, ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీలు), 5జీ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో వెండి వినియోగం భారీగా పెరగడం దీనికి తరువాయి 2 వ పేజీలో...

### విశ్వవాణి



గాలిలోనే విద్యుత్తును సరఫరా చేసే వ్యవస్థను ఫిన్లాండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ ఔలు పరిశోధకుల బృందం విజయవంతంగా పరీక్షించింది. అంటే.. విద్యుత్తు సరఫరాలో ఎలాంటి వైర్లు వాడకుండానే, అత్యంత శక్తిమంతమైన అల్ట్రా సోనిక్ సౌండ్ వేవ్స్‌ను ఉపయోగించి గృహాలకు విద్యుత్తును అందించింది. ఈ వ్యవస్థ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే బహిరంగ ప్రదేశాల్లో విద్యుత్తు స్తంభాలు, వైర్ల వాడకం భారీగా తగ్గనుంది.

## దావోస్‌లో రేవంత్ బిజీబిజీ

### పెట్టుబడులే లక్ష్యంగా కంపెనీలతో చర్చలు.. దిగ్గజ సంస్థల అధినేతలతో వరుస భేటీలు



ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం తొలిరోజే సత్తా చాటింది. రాష్ట్రానికి భారీ పెట్టుబడులే లక్ష్యంగా దావోస్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ప్రపంచ దిగ్గజ సంస్థల అధినేతలు, వివిధ దేశాల మంత్రులతో వరుస భేటీలు నిర్వహిస్తూ తెలంగాణలో ఉన్న అపార అవకాశాలను వివరిస్తున్నారు.

దావోస్: తెలంగాణ రైజింగ్ నినాదంతో సాగుతున్న ఈ పర్యటనలో మొదటి రోజే పలు కీలక ఒప్పందాలకు పునాది పడింది. గూగుల్, యూనిలీవర్, ఫిలిప్స్ వంటి అంతర్జాతీయ సంస్థలతో పాటు యూఏఈ, ఇజ్రాయెల్, సౌదీ అరేబియా ప్రతినిధులతో జరిగిన చర్చలు ఫలప్రదమయ్యాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హెల్త్ టెక్, స్కిల్ డెవలప్‌మెంట్, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి కీలక రంగాల్లో రాష్ట్రానికి పెట్టుబడులు, సాంకేతిక సహకారం అందించేందుకు పలు సంస్థలు ముందుకొచ్చాయి. సీఎం వెంట మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలువురు అధికారుల బృందం బిజీబిజీగా గడిపింది.

**ఇజ్రాయెల్ ఇన్నోవేషన్ అథారిటీతో కీలక భేటీ**

రేవంత్ రెడ్డి ఇజ్రాయెల్ ఇన్నోవేషన్ అథారిటీ ఛైర్మన్ అలోన్ స్టోపెల్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వ్యవసాయం, వాతావరణ మార్పుల రంగాల్లో ఇన్నోవేషన్ స్టార్టప్‌లకు సహకారం అందించడంపై చర్చించారు. ఆర్టిఫిషియల్ తరువాయి 2 వ పేజీలో...




వార్డు మెంబర్.. కార్పొరేటర్.. మున్సిపల్ చైర్మన్.. మేయర్..

మీ టార్గెట్ ఏదైనా సరే.. మిమ్మల్ని గెలిపించి.. మీరు కోరుకున్న పదవిలో కూర్చోబెట్టే స్ట్రాటజీ మాది..

మీ గెలుపు కోసం మా ఫార్ములా..

మీ అధికారానికి మా విజయ మంత్ర..

వివరాలకు 9493541919 నంబర్‌కు కాల్ చేయండి

## రాశి ఫలాలు
21.1.2026

మేషం: సమాజంలో విశేషంగా పలుకుబడి పెరుగుతుంది. నూతన వాహనం కొనుగోలు చేస్తారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. చిన్ననాటి మిత్రులు నుండి అందిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాలలో నూతన అవకాశాలు సద్వినియోగం చేసుకుంటారు. ఉద్యోగస్తులకు పదవులు పెరుగుతాయి.

వృషభం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వివాదాలకు సంబంధించి ఆప్తుల నుండి కీలక సమాచారం అందుతుంది. నిరుద్యోగులకు నూతన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ముఖ్యమైన వ్యవహారాలలో శ్రమ ఫలిస్తుంది. వృత్తి వ్యాపారాలలో మేలైన ఫలితాలు పొందుతారు. సంతానం విద్యా ఫలితాలు సంతృప్తి కలిగిస్తాయి.

మిధునం: బంధుమిత్రులతో మాటపట్టింపులు కలుగుతాయి. ఇతరులకు ధన పరంగా మాట ఇచ్చి ఇబ్బందులు ఎదుర్కొంటారు. చేపట్టిన పనులు ఆకస్మికంగా వాయిదా వేస్తారు. కుటుంబ విషయంలో స్థిరమైన ఆలోచనలు చెయ్యలేరు. వృత్తి వ్యాపారాలు అంతంత మాత్రంగా సాగుతాయి. ఉద్యోగస్తులకు అధికారుల నుండి ఒత్తిడి తప్పదు.

కర్కాటకం: పాత రుణాలు తీర్చడానికి నూతన ప్రయత్నాలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి కొంత నిరాశ కలిగిస్తుంది. చిన్ననాటి మిత్రులతో కలహా సూచనలున్నవి. దూరప్రయాణ సూచనలు ఉన్నవి. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. వృత్తి ఉద్యోగాలలో సహోద్యోగులతో మాటపట్టింపులు ఉంటాయి. వ్యాపారాలు మందగిస్తాయి.

సింహం: గృహమున శుభకార్యాలు నిర్వహిస్తారు. ఆర్థికంగా మరింత మెరుగైన పరిస్థితులు ఉంటాయి. ముఖ్యమైన వ్యవహారాలలో ఆశించిన పురోగతి లభిస్తుంది. విలువైన గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. వృత్తి వ్యాపారాలలో ఉత్సాహంగా పని చేసి లాభాలు అందుకుంటారు. ఉద్యోగార్థులకు ఆశించిన స్థాన చలనాలు కలుగుతాయి.

కన్య: దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. జీవిత భాగస్వామితో పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. ఆదాయ మార్గాలు మెరుగుపడతాయి. దీర్ఘకాలిక రుణాలు తీర్చగలరు. వృత్తి వ్యాపారాలలో నూతన లాభాలు అందుకుంటారు. ఉద్యోగ వాతావరణం అనుకూలంగా ఉంటుంది. నిరుద్యోగుల కలలు సాకారం అవుతాయి. స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు కలిసివస్తాయి.

తుల: కొన్ని వ్యవహారాలలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. చేపట్టిన పనుల్లో పురోగతి సాధిస్తారు. ఆర్థిక అనుకూలత కలుగుతుంది. సోదరులతో దీర్ఘకాలిక వివాదాలు పరిష్కార దిశగా సాగుతాయి. వృత్తి వ్యాపారాలు ఆశించిన విధంగా రాణిస్తాయి. ఉద్యోగ విషయంలో చిన్నపాటి ఇబ్బందులు ఉన్నప్పటికీ అనుకున్న సమయానికి పనులు పూర్తి చేస్తారు. విద్యార్థులు మరింత కష్టపడాలి.

వృశ్చికం: చేపట్టిన పనులు వ్యయప్రయాసలతో కాని పూర్తికావు. కొన్ని వ్యవహారాలలో కావలసిన వారే మోసగిస్తారు. ఆదాయానికి మించి ఖర్చులుంటాయి. సన్నిహితులతో మాటపట్టింపులు ఉంటాయి. వృత్తి ఉద్యోగాలలో పని ఒత్తిడి పెరిగి సమయానికి నిద్రహారాలు ఉండవు. వ్యాపారాలు తీసుకున్న నిర్ణయాలు కలిసిరాక నిరాశ కలిగిస్తాయి.

ధనస్సు: సమాజంలో విశేషమైన గౌరవమర్యాదలు కలుగుతాయి. నూతన వ్యక్తుల పరిచయాలు లాభదాయకంగా ఉంటాయి. అనుకున్న సమయానికి అనుకున్న విధంగా పనులు పూర్తవుతాయి. భూ సంబంధిత క్రయ విక్రయాలలో లాభాలు అందుతాయి. ఉద్యోగస్తులకు అధికారుల ఆదరణ పెరుగుతుంది. నిరుద్యోగులకు శుభవార్తలు అందుతాయి.

మకరం: అధిక శ్రమతో అల్ప ఫలితాన్ని పొందుతారు. కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యలు మరింత కలవర పెడతాయి. బంధు మిత్రులతో ఊహించని వివాదాలు కలుగుతాయి. చేపట్టిన పనులలో తొందరపాటు నిర్ణయాలు చేయడం మంచిది కాదు. వృత్తి వ్యాపారాలు అంతంత మాత్రంగా సాగుతాయి. ఉద్యోగస్తులకు నూతన బాధ్యతలు వలన విశ్రాంతి ఉండదు.

కుంభం: ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. వృత్తి వ్యాపారాలలో అవసరానికి మించి ఖర్చు చేయవలసి వస్తుంది. చేపట్టిన పనులు మందకొడిగా సాగుతాయి. ఆర్థికంగా కొంత ప్రతికూల పరిస్థితులుంటాయి. ఉద్యోగస్తులకు బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించడంలో లోపాలు ఉంటాయి. నిరుద్యోగ ప్రయత్నాలు మందగిస్తాయి.

మీనం: ఆర్థిక లావాదేవీలు కొంత మందకోడిగా సాగుతాయి. శ్రమతో గాని కొన్ని పనులు పూర్తి కావు. కుటుంబ పెద్దలతో కల సూచనలు ఉన్నవి. దూర ప్రయాణాలలో వాహనం ఇబ్బందులు ఉంటాయి. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. వృత్తి వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. నిరుద్యోగులకు ప్రయత్నాలు వాయిదా వేస్తారు.





# రేవంత్ నిన్ను వదలం

మొదటి పేజీ తరువాయి

బామ్మర్ది బాగోతాన్ని పొద్దున బయటపెడితే సాయంత్రం తనకు నోటీసులు ఇచ్చారని అన్నారు. రేవంత్ రెడ్డి దమ్ముంటే, ధైర్యం ఉంటే, తప్పు చేయకుంటే బొగ్గు కుంభకోణంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఇందుకు అన్ని ఆధారాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భట్టి విక్రమార్కల మధ్య కొట్లాట బయటపడిందని, టెండర్ల కోసం చేస్తున్నదంతా తెలుస్తున్నదని అన్నారు. వాటిని డైవర్ట్ చేసేందుకు తనకు సిట్ నోటీసులు అని అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని సిట్‌లు వేసినా తాము భయపడేది లేదని అన్నారు. ఉద్యమాలు, పోరాటాలు, అరెస్టులు తమకు కొత్త కాదని చెప్పారు. తాము కేసీఆర్ నాయకత్వంలో రాటుదేలిన సైనికులమని అన్నారు. ఉద్యమంలో వందలాది కేసులు పెట్టినా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ కోసం పోరాడామని చెప్పారు. కాంగ్రెస్ నాయకుల లెక్క సిట్ నోటీసులు రాగానే పారిపోయేవాళ్ళం కాదని హరీశ్ రావు అన్నారు. అక్రమ కేసులు తనకు కొత్త కాదని... సిట్ ఇచ్చే నోటీసులు తన ప్రజా పోరాటానికి దక్కిన గౌరవంగానే భావిస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని కేసులు పెట్టినా హరీశ్ రావు గొంతు సింహంలా గర్జిస్తూనే ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రజల పక్షాన ఇంకా గట్టిగా పోరాడుతూనే ఉంటామని చెప్పారు. తనకు వచ్చే నోటీసులకు సమాధానం చెప్పడానికి తాను ఎప్పుడూ సిద్ధమేనని చెప్పారు.

## హరీశ్‌ను మళ్లీ పిలుస్తాం: సజ్జనార్

హైదరాబాద్, జనవరి 20 (ఈవార్తలు): ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత హరీశ్ రావును విచారించినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. మంగళవారం రాత్రి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'హరీశ్ రావు కుమారుడు అమెరికా వెళుతున్న కారణంగా.. ముందుగా వెళ్లేందుకు అనుమతి ఇచ్చాం. ఈ కేసులో ఎవరినీ ప్రభావితం చేయొద్దని హరీశ్ రావుకు సూచించాం. హరీశ్ రావుకు సుప్రీంకోర్టులో స్టే రాలేదు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తాం' అని సంచలన వ్యాఖ్యలు చేశారు.



# దావోస్‌లో రేవంత్ బిజీబిజీ

మొదటి పేజీ తరువాయి

ఇంటెలిజెన్స్, డీప్‌టెక్, హెల్త్ టెక్, సైబర్ సెక్యూరిటీ, ఏరోస్పేస్ రంగాల్లో తెలంగాణ స్టార్టప్‌లకు ఇజ్రాయెల్ పూర్తి మద్దతు ప్రకటించింది. త్వరలో ఇజ్రాయెల్ స్టార్టప్‌లతో కలిసి తెలంగాణలో పైలట్ ప్రోగ్రామ్‌లు ప్రారంభించేందుకు ఒప్పందం కుదిరింది. అటు.. హైదరాబాద్ శివార్లలో తలపెట్టిన భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రభుత్వం తమ సహకారం అందిస్తుందని ఆ దేశ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ తెలిపారు. నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టులో ఏఐ, విద్య, ఆరోగ్యం వంటి జోన్ల ఏర్పాటుపై సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు ఇరు ప్రభుత్వాల అధికారులతో సంయుక్త టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

### స్కిల్ వర్సిటీలో సౌదీ ఎక్స్‌పర్టైజ్

సౌదీ అరేబియాకు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థ 'ఎక్స్‌పర్టైజ్' తెలంగాణలో కొత్తగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో చేతులు కలిపేందుకు ఆసక్తి చూపింది. ఆ సంస్థ సీఈఓ మొహమ్మద్ ఆశిఫ్ సీఎంతో భేటీ అయ్యారు. ఏటా తమకు అవసరమైన 5 వేల మంది నిపుణులను స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఎంపిక చేసుకునేందుకు, వారికి శిక్షణ ఇచ్చేందుకు సిద్ధమని తెలిపారు. పెట్రో కెమికల్స్, ఆయిల్, గ్యాస్ రంగాల్లో అవసరమైన శిక్షణను అందించేందుకు ఈ ఒప్పందం దోహదపడనుంది.



ప్రముఖ హెల్త్ టెక్ సంస్థ రాయల్ ఫిలిప్స్.. తెలంగాణలో ఏఐ ఆధారిత ఆరోగ్య సేవల విస్తరణకు ముందుకొచ్చింది. హైదరాబాద్‌లో 'నాలెడ్జ్ హబ్' ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తామని ఫిలిప్స్ వైస్ ప్రెసిడెంట్ జాన్ విల్లెమ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఏఐ సిటీని నిర్మిస్తున్నామని, నాలెడ్జ్ హబ్ ఏర్పాటుకు ఇదే సరైన సమయమని మంత్రి శ్రీధర్ బాబు వారిని కోరారు. లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త పాలసీని ఫిలిప్స్ బృందం ప్రశంసించింది.

గూగుల్ ఆసియా పసిఫిక్ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తాతో సీఎం రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ సెక్యూరిటీ, వ్యవసాయ రంగంలో ఏఐ వినియోగం, వాతావరణ మార్పుల వంటి అంశాల్లో తెలంగాణ ప్రభుత్వానికి సాంకేతిక సహకారం అందించేందుకు గూగుల్ అంగీకరించింది. కోర్ సిటీని కాలుష్య రహితంగా మార్చేందుకు, రైతుల సమస్యల పరిష్కారానికి గూగుల్ టెక్నాలజీని ఉపయోగించుకోనున్నారు. కన్స్యూమర్ గూడ్స్ దిగ్గజం యూనిలీవర్ సంస్థ హైదరాబాద్‌లో తమ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తోంది. ఆ సంస్థ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెమ్ ఉయిజెన్‌తో జరిగిన భేటీలో సీఎం రేవంత్ ఈ ప్రతిపాదన ఉంచారు. హైదరాబాద్ ఇప్పటికే మెక్‌డొనాల్డ్స్, పెప్సీకో వంటి సంస్థల జీసీసీలకు కేంద్రంగా ఉందని, యూనిలీవర్ రాకకు అన్ని రకాల అనుమతులు వేగంగా ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీనిపై సంస్థ సానుకూలంగా స్పందించింది.

# విచారణలకు భయపడం

మొదటి పేజీ తరువాయి

అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మీరు ఎన్ని విచారణలైనా చేసుకోండి.. మేం భయపడం. ఈ లొట్టపీసు కేసులో కేసీఆర్‌కు కూడా నోటీసులు ఇస్తారంట.. ఇచ్చుకోండి" కేటీఆర్ వ్యాఖ్యానించారు. 'ఫోన్ ట్యాపింగ్ కేసును హైకోర్టు, సుప్రీంకోర్టులు కొట్టేశాయి. అయినా ఎంక్వైరీలు చేయిస్తున్నారు. డెవర్షన్ పాలిటిక్స్ రేవంత్‌కు వెన్నతో పెట్టిన విద్య. రేవంత్‌రెడ్డి బావమరిది సృజన్‌రెడ్డికి కోల్ టెండర్లు దక్కేలా ప్రయత్నాలు జరిగాయి. సింగరేణిలో స్కామ్‌ను నేను ఆధారాలతో సహా బయటపెడతా.. సింగరేణిలో రేవంత్ బావమరిదిని కింగ్‌పిన్ చేసి ఆయన రింగ్ తిప్పేలా చేశారు' అని ఆరోపించారు. 'కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సింగరేణి దోపిడీ మొదలైంది. సింగరేణి టెండర్లపై హరీశ్ చేసిన కామెంట్స్‌పై ప్రభుత్వం ఎందుకు స్పందించదు. బీఆర్ఎస్ హయాంలో సింగరేణిలో రాజకీయ జోక్యం లేదు. నైని కోల్ బ్లాక్ రద్దు వెనుక వాటాల పంచాయితీ ఉంది. నైని కోల్ బ్లాక్ కుంభకోణంపై హరీశ్ మాట్లాడారనే అక్కసుతో నోటీసులు. అసెంబ్లీలో మంత్రులను హరీశ్ ఫుట్‌బాల్ ఆడుకున్నారు' అని కేటీఆర్ పేర్కొన్నారు.



# చలాన్లపై వాహనదారులను ఇబ్బంది పెట్టొద్దు

మొదటి పేజీ తరువాయి

కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా అరైవ్-అలైవ్ పేరుతో ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులకు పోలీసులు చలానాలు వేయగానే.. వారి బ్యాంకు ఖాతా నుంచి ఆ మొత్తం ఆటోమెటిక్‌గా చెల్లింపు జరిగిపోయేలా సరికొత్త వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరముందని చెప్పారు. అయితే, హైకోర్టు తాజా తీర్పు భిన్నంగా వెలువరించడం గమనార్హం.

# 90 రోజుల ముందే టికెట్ల ధరల నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

ఉత్తర్వులు న్యాయవాది విజయ్ గోపాల్ హైకోర్టులో సవాల్ చేయడంతో ఆ వ్యవహారం న్యాయస్థానం ముందుకు వచ్చింది. వాదనల సందర్భంగా పిటిషనర్ విజయ్ గోపాల్ కీలక అంశాలను మంగళవారం కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. సినిమా బడ్జెట్ ఎంత, ఎక్కడి నుంచి డబ్బులు తీసుకొచ్చారు, ఆదాయ వ్యయాల వివరాలు పరిశీలించకుండా హోంశాఖ టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇస్తోందని ఆరోపించారు. నిర్మాతల నుంచి అఫిడవిట్ కూడా తీసుకోకుండా ధరలు పెంచడం ప్రజల హక్కులకు భంగం కలిగించడమేనని వాదించారు. ఆ ప్రక్రియ పూర్తిగా వాస్తవానికి దూరంగా జరుగుతోందని పిటిషన్ లో పేర్కొన్నారు. ది రాజా సాబ్ సినిమా విషయం జరిగిన దాన్ని ప్రస్తావించారు. కోర్టులో విచారణ జరుగుతుండగానే, జనవరి 8వ తేదీన అర్ధరాత్రి ఆ మూవీకి అనుమతి ఇస్తూ ప్రభుత్వం మెమో జారీ చేసిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అంతేకాదు, అదే రోజు మన శంకర వరప్రసాద్ గారు చిత్రానికి టికెట్ ధరలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. అయితే ఆ ఉత్తర్వులను ప్రభుత్వ న్యాయవాది కోర్టు ముందు ప్రస్తావించలేదని పిటిషనర్ ఆరోపించారు. కోర్టు ఆదేశాలను పక్కనపెట్టి.. న్యాయస్థానానికి తెలియజేయకుండా ఉత్తర్వులు జారీ చేయడం తీవ్ర తప్పిదమని హైకోర్టు అభిప్రాయపడింది. హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిపై ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ ఉత్తర్వులు జారీ చేయడాన్ని న్యాయస్థానం తీవ్రంగా తప్పుపట్టింది. ప్రభుత్వ న్యాయవాది కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణను వాయిదా వేసింది. అదే సమయంలో భవిష్యత్తుకు సంబంధించి కీలక మార్గదర్శకాలు ఇచ్చింది. ఇకపై ఏ సినిమా టికెట్ ధరల పెంపు నిర్ణయం తీసుకున్నా, అది సినిమా విడుదలకు కనీసం 90 రోజుల ముందే ఖరారు చేసి ప్రకటించాల్సిందేనని స్పష్టం చేసింది. ఆ విధానాన్ని పాటించకపోతే, భవిష్యత్తులో కఠిన చర్యలు తప్పవన్న సంకేతాలను కూడా హైకోర్టు ఇచ్చింది.

# వెండి.. బంగారమాయెనే!

మొదటి పేజీ తరువాయి

ప్రధాన కారణంగా నిపుణులు చెబుతున్నారు. గత నాలుగు రోజుల్లోనే కిలో వెండి ధర ఏకంగా రూ.34 వేల వరకు పెరగడం గమనార్హం. బంగారం ధరలు కూడా అదే దిశగా పరుగులు తీస్తున్నాయి. మంగళవారం ఒక్కరోజే 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.3,540 పెరిగి రూ.1,49,780కు చేరింది. వచ్చే నెల నుంచి శుక్ర మౌఢ్యమి ముగిసి పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కానుండటంతో బంగారం, వెండి ఆభరణాలపై డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో రాబోయే రోజుల్లో ధరలు ఇంకా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయని మార్కెట్ వర్గాలు అంటున్నాయి.

# ఇకపై ఇంటి నుంచే ఫిర్యాదులు




**పోలీస్ శాఖ కీలక నిర్ణయం**

హైదరాబాద్, జనవరి 20 (ఈవార్తలు): శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలతో అనుబంధం పెంచుకోవడం విషయంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్న తెలంగాణ పోలీస్ శాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై బాధితుల ఇంటి వద్దేఫిర్యాదు చేసుకునే వెసులుబాటు కల్పిస్తోంది. సాంకేతిక కొత్త పుంతలు తొక్కుతున్న కొద్దీ నేరాలు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయి. అయితే చాలా కేసుల్లో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయలేక పోతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే మరిన్ని సమస్యల్లో ఇరుక్కుంటామని చాలామంది భావించడంతో పాటు స్టేషన్‌కు వెళ్లాలంటే ఇబ్బంది పడడం కూడా కారణమే. దీన్ని నివారించడం కోసం బాధితులు పోలీస్ స్టేషన్‌కి వెళ్లకుండానే ఆన్‌లైన్‌లోనే ఫిర్యాదు చేసేలా సీ-మిత్ర పేరుతో ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేశారు హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు. సాంకేతికత అందిపుచ్చుకోవడంలో నిపుణుల కంటే నేరగాళ్లే ముందుంటున్నారు. దీంతో ప్రజల సొమ్మును విచ్చలవిడిగా కాజేస్తున్నారు. వీటిలో ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్, ఐడెంటిటీ థెఫ్ట్ వంటి అనేక కేసులు ఉన్నాయి. బాధితులు ఫిర్యాదు చేయకపోవడం వల్ల దుండగులను పట్టుకోవడం పోలీసులకూ కష్టంగా మారుతోంది. బాధితులు ఫిర్యాదు చేయలేకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడానికి చాలా మంది వెనకాడుతుంటారు. అందుకే ఇకపై స్టేషన్‌కు వెళకుండానే ఫిర్యాదు చేసేలా సీ-మిత్ర పేరుతో వర్చువల్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. దేశంలోనే తొలిసారి ఏర్పాటైన ఈ హెల్ప్ డెస్క్ 10 రోజుల్లోనే వెయ్యి మందికి ఫోన్ చేసి ఏఐ సాయంతో 200 మందికి ఫిర్యాదు డ్రాఫ్ట్‌లు సిద్ధం చేసింది. అంతేకాదు, నిమిషాల వ్యవధిలోనే ఎఫచవతీతీచఆర్ కాపీలను బాధితుల ఫోన్లకు చేరవేసింది. సైబర్ మోసాల బారిన పడినవారు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఫిర్యాదు ప్రక్రియ పూర్తి చేయడం సీ-మిత్ర ప్రత్యేకత. సైబర్ మోసానికి గురయినప్పుడు మొదట 1930 నంబర్‌కు కాల్ చేయాలి. లేదా జాతీయ సైబర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి. తర్వాత ఎఫచవతీతీచఆర్ నమోదు కోసం పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సి ఉంటుంది. ఐతే, ఇక్కడే అసలు సమస్య వస్తోంది. చాలామంది స్టేషన్‌కి వెళ్లలేక ఫిర్యాదు దగ్గరే ఆగిపోతున్నారు. 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు, జాతీయ సైబర్ పోర్టల్‌కు వచ్చే ఫిర్యాదుల్లో కేవలం 18% మాత్రమే ఎఫచవతీతీచఆర్‌లుగా మారుతున్నాయి. దీంతో పోలీసు శాఖనే వారి ఇంటికి వచ్చేందుకు సిద్ధమైంది. సీ-మిత్ర ద్వారా దీనిని 100 శాతం పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు సైబర్ క్రైం పోలీసులు. బాధితులు స్టేషన్‌కు వెళ్లకుండా హెల్ప్ డెస్క్ ద్వారా ఇంటి నుంచే ఫిర్యాదు ప్రక్రియ పూర్తి చేసేలా సేవలు అందించడానికి సిద్ధమైంది. సైబర్ మోసాల బారిన పడినవారికి సీ-మిత్ర సిబ్బందే స్వయంగా ఫోన్ చేస్తారు. బాధితుల వివరాలు సేకరిస్తారు. ఏఐ ద్వారా పక్కాగా ఫిర్యాదు డ్రాఫ్ట్ సిద్ధం చేసి వాట్సాప్‌లో బాధితులకు పంపిస్తారు. బాధితులు దాన్ని ప్రింట్ తీసుకుని, సంతకం చేసి సైబర్ మిత్ర హెల్ప్ డెస్క్, స్టేషన్ హౌజ్ ఆఫీసర్, క్రైమ్ పోలీస్ స్టేషన్, బషీర్‌బాగ్, హైదరాబాద్-500029 అనే అడ్రస్‌కు పోస్ట్ లేదా కొరియర్ ద్వారా పంపింతే చాలు. లేదా సైబర్ క్రైం పీఎస్‌లో డ్రాప్ బాక్స్ ఉంటుంది. దాంట్లో ఫిర్యాదు కాపీ వేసిన సరిపోతుంది. వాటి ఆధారంగా సైబర్ క్రైం పోలీసులు ఎఫచవతీతీచఆర్ నమోదు చేస్తారు. తద్వారా బాధితులకు వేగంగా న్యాయం చేయడానికి అవకాశం ఉంటుందని పోలీసులు అంటున్నారు. కాగా ప్రస్తుతం హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అందిస్తున్న ఈ సేవలను త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిస్తామని పోలీసు అధికారులు చెబుతున్నారు.



## దుర్గం చెరువు బాధ్యత మాదే

**హైడ్రా కమిషనర్ రంగనాథ్**

హైదరాబాద్, జనవరి 20 (ఈవార్తలు): దుర్గం చెరువును సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని, ఇక నుంచి ఆ బాధ్యతను తాము తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. దుర్గం చెరువు, పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. జీహెచచవతీతీచంసీ, జలమండలి, నీటిపారుదల, రహేజా అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. సమీప ప్రాంతాల నుంచి మురుగు నీరు చేరడం వల్లే దుర్గం చెరువులో గుర్రపుడెక్క భారీగా పెరిగిందని రంగనాథ్ అన్నారు. అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు. దుర్గం చెరువులో గుర్రపుడెక్క పెరగడంతో పర్యాటకం దెబ్బతిన్నది. చెరువులో పర్యాటక బోట్లు కూడా తిరగడం లేదు. బోటింగ్ లేకపోవడంతో సందర్శనకు వచ్చిన పర్యాటకులు నిరాశతో వెళ్లిపోతున్నారు. ఈ నేపథ్యంలో అధికారులతో కలిసి హైడ్రా కమిషనర్ దుర్గం చెరువును సందర్శించారు.

## 5 నిమిషాలు లేటైనా ఎంట్రీ

**ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం**

హైదరాబాద్, జనవరి 20 (ఈవార్తలు): తెలంగాణలో ఇంటర్ వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఇంటర్ బోర్డు ఊరట కల్పించింది. పరీక్షా కేంద్రానికి 5 నిమిషాల వరకు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను కూడా పరీక్ష రాసేందుకు అనుమతించాలని నిర్ణయించింది. గతేడాది అమలు చేసిన ఈ నిబంధననే ఈసారి కూడా కొనసాగించనున్నట్లు స్పష్టం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షలకు 9 లక్షల మందికి పైగా విద్యార్థులు ఫీజులు చెల్లించారు. కాగా, రేపు, ఎల్లుండి ఇంగ్లిష్ ప్రాక్టికల్స్, 23న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్, 24న ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలు నిర్వహిస్తారు. ఇక, ఫిబ్రవరి 2 నుంచి 21 వరకు ఇతర ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి.



# గూడ్స్ వాహనాలపై జీవితకాల పన్ను!

**కొత్త నిబంధనకు సర్కారు కసరత్తు**




హైదరాబాద్, జనవరి 20 (ఈవార్తలు): సరకు రవాణా వాహనాల పన్నుల విధానంలో కీలక మార్పులు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఏళ్లుగా అమల్లో ఉన్న త్రైమాసిక (ప్రతి మూడు నెలలకోసారి) పన్ను చెల్లింపు విధానానికి స్వస్తి పలికి, దాని స్థానంలో జీవితకాల పన్ను (లైఫ్‌టైమ్ ట్యాక్స్) విధానాన్ని తీసుకురావాలని యోచిస్తోంది. ఈ మార్పు ద్వారా వాహనాల యజమానులకు ఊరట కల్పించడంతో పాటు పన్ను ఎగవేతకు శాశ్వతంగా అడ్డుకట్ట వేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం ఉన్న విధానం ప్రకారం రాష్ట్రంలోని సుమారు 25 శాతం గూడ్స్ వాహనాలు సరిగా పన్ను చెల్లించడం లేదని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లడమే కాకుండా, పన్నుల వసూలు కోసం అధికారులు తరచూ వాహనాలను ఆపి తనిఖీ చేయాల్సి వస్తోంది. ఈ సమస్యను అధిగమించేందుకు, కొత్తగా కొనుగోలు చేసే సరకు రవాణా వాహనాలకు రిజిస్ట్రేషన్ సమయంలోనే జీవితకాల పన్ను వసూలు చేయాలని రవాణా శాఖ ప్రతిపాదిస్తోంది. వాహనం ధరలో 7.5 శాతాన్ని లైఫ్‌టైమ్ ట్యాక్స్‌గా నిర్ణయించే అవకాశం ఉంది. ఈ అంశంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే అసెంబ్లీలో సూచనప్రాయంగా వెల్లడించారు. ఈ కొత్త విధానం అమల్లోకి వస్తే వాహన యజమానులకు ఎంతో మేలు జరుగుతుంది. ప్రతి మూడు నెలలకు ఒకసారి పన్ను చెల్లించే భారం, గడువు మరచిపోతే విధించే జరిమానాల బెడద తప్పుతుంది. అధికారుల తనిఖీల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. అయితే, ఈ కొత్త నిబంధన కేవలం కొత్తగా కొనుగోలు చేసే వాహనాలకు మాత్రమే వర్తిస్తుందని, పాత వాహనాలకు యథావిధిగా త్రైమాసిక పన్ను విధానమే కొనసాగుతుందని స్పష్టమవుతోంది. ప్రభుత్వానికి ఈ విధానం వల్ల ప్రారంభంలో ఒకేసారి పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరినా, భవిష్యత్తులో ఆ వాహనాల నుంచి త్రైమాసిక ఆదాయం ఆగిపోతుంది. అయినప్పటికీ, పన్ను ఎగవేతను పూర్తిగా నివారించడం ద్వారా దీర్ఘకాలంలో ప్రభుత్వానికి ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. త్వరలోనే దీనిపై అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.

# రేవంత్-మంత్రుల మధ్య 'బొగ్గు' చిచ్చు!

**అవినీతిని బయటపెట్టినందుకే హరీశ్‌ను టార్గెట్**

**సుప్రీంకోర్టు క్లీన్ చిట్ ఇచ్చినా వేధిస్తున్నారు**

**మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మండిపాటు**



హైదరాబాద్, జనవరి 20 (ఈవార్తలు): సింగరేణి బొగ్గు గనుల కాంట్రాక్టుల్లో జరిగిన భారీ అవినీతిని బయటపెట్టినందుకే మాజీ మంత్రి హరీశ్ రావును టార్గెట్ చేసి సిట్ నోటీసులు జారీ చేశారని బీఆరచవతీతీచస్ సీనియర్ నేత, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, ఇది పూర్తిగా రాజకీయ కక్షసాధింపు చర్య అని మండిపడ్డారు. సుప్రీంకోర్టు క్లీన్ చిట్ ఇచ్చినప్పటికీ కావాలనే హరీశ్ రావును వేధిస్తున్నారని అన్నారు. అసెంబ్లీ వేదికగా, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తుంటే కేసులు పెట్టి భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం, ఫార్ములా ఈ-రేస్, విద్యుత్ అంశాల పేరుతో విచారణలంటూ వేధింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఎంతమంది నోటీసులు ఇచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బయటపెడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని దండుపాళ్యం ముఠా నడుపుతోందని, ఆ ముఠాకు నాయకుడు సీఎం రేవంత్ రెడ్డేనని వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సివిల్ సప్లయ్, సమ్మక్క సారలమ్మ టెండర్లు, పారిశ్రామిక భూముల కేటాయింపుల్లో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. రూ.1,600 కోట్ల బొగ్గు గనుల కాంట్రాక్ట్ విషయంలో సీఎం, మంత్రుల మధ్యే విభేదాలు వచ్చాయని తెలిపారు. రోజుకొక కుంభకోణంతో ప్రభుత్వం నడుస్తోందని విమర్శించిన ఆయన, ప్రభుత్వ అవినీతిపై కూడా సిట్ వేయాలని డిమాండ్ చేశారు. హరీశ్ రావు ప్రజల కోసం పోరాడిన నాయకుడని, ఆయన వెంట తెలంగాణ సమాజం మొత్తం ఉందని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## నితిన్ నబిన్‌కు జెడ్ కేటగిరీ భద్రత





న్యూఢిల్లీ: బీజేపీ నూతన జాతీయాధ్యక్షుడిగా ఇవాళ బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్‌కు కేంద్ర ప్రభుత్వం జెడ్ కేటగిరీ భద్రతను కల్పించింది. ఆయనకు ముప్పు పొంచి ఉందని ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇకపై సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) కమాండోలు నితిన్ నబిన్‌కు రక్షణ కవచంగా వ్యవహరించనున్నారు. ఈ ఆదేశాల ప్రకారం... నితిన్ నబిన్ దేశవ్యాప్తంగా పర్యటించేటప్పుడు, బహిరంగ సభల్లో పాల్గొనే సమయంలో, అలాగే ఆయన నివాసం వద్ద సీఆర్పీఎఫ్ దళాలు 24 గంటలూ పహారా కాస్తాయి. సాధారణంగా కీలక రాజకీయ నేతలు, కేంద్ర మంత్రులకు ఇలాంటి ఉన్నతస్థాయి భద్రత కల్పిస్తారు. గతంలో బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన జేపీ నడ్డాకు కూడా ఇదే తరహా భద్రతను కొనసాగించారు. నిజానికి, నితిన్ నబిన్ 2025 డిసెంబర్ లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైనప్పటి నుంచే భద్రతా ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఇప్పుడు పూర్తిస్థాయి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో భద్రతను జెడ్-కేటగిరీకి పెంచారు. 46 ఏళ్ల నితిన్ నబిన్, బీజేపీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన అత్యంత పిన్న వయస్కుడిగా నిలిచారు. బీహార్‌లోని బంకీపూర్ నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన, గతంలో రాష్ట్ర మంత్రిగా కూడా అనుభవం ఉంది. పశ్చిమ బెంగాల్, అసోం, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల్లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం ఆయన విస్తృతంగా పర్యటించాల్సి ఉన్నందున భద్రతను కట్టుదిట్టం చేయడం కీలకమని అధికారులు భావిస్తున్నారు.

## నిర్మల్‌లో నెత్తుటి రహదారి

**ఘోర రోడ్డు ప్రమాదం.. నలుగురు మృతి**

**సోమవారం అర్ధరాత్రి ఘటన**

నిర్మల్, జనవరి 20 (ఈవార్తలు): నిర్మల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. భైంసా పట్టణంలోని సత్‌పూల్ బ్రిడ్జి వద్ద ఎదురెదురుగా వస్తున్న కంటైనర్, కారు ఢీకొన్న ఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తమ బంధువులను పరామర్శించేందుకు కారులో హైదరాబాద్ వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదంలో కబీరు మండలం కుప్టీ గ్రామానికి చెందిన బోజరాం పటేల్ (42), రాజన్న (60), బాబన్న (70), కారు డ్రైవర్ వికాస్ (35) మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిలో ఇటీవలే సర్పంచ్‌గా ఎన్నికైన గంగాధర్ కూడా ఉన్నారు. ఆయనకు తలకు తీవ్ర గాయాలు కావడంతో నిజామాబాద్‌లోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం భైంసా ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## కవిత పార్టీకి పనిచేస్తలేను

**ఎన్నికల వ్యూహకర్త పీకే క్లారిటీ**

పాట్నా/హైదరాబాద్, జనవరి 20 (ఈవార్తలు): తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారుతున్న నేపథ్యంలో తెలంగాణ రాజకీయాల్లోకి రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ మళ్లీ ఎంట్రీ ఇవ్వనున్నారని.. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత స్థాపించే రాజకీయ పార్టీకి ఆయన వ్యూహ రచన చేయనున్నారని ప్రచారం జోరుగా సాగుతోంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి బహిష్కరణకు గురయిన కవిత స్థాపించనున్న పార్టీకి పని చేస్తారని సమాచారం. ఆమె ఏర్పాటు చేసే పార్టీ కోసం పీకే పని చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. కవితతో కలిసి పని చేసేందుకు పీకే ఆసక్తి కనబరిచారని గత రెండు రోజులుగా విస్తృత ప్రచారం సాగుతోంది. అయితే ఈ ప్రచారాన్ని ప్రశాంత్ కిశోర్ ఖండించారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కె. కవిత తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించడంపై ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్‌తో కలిసి చురుగ్గా చర్చించినట్లు వార్తలు వెలువడిన నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ అవన్నీ వట్టి ఊహాగానాలే తేల్చి చెప్పారు.

**కలిసింది నిజమే: కవిత సన్నిహితులు**

కవిత, ప్రశాంత్ కిశోర్ భేటీపై కవిత సన్నిహితులు స్పందించారు. ఇద్దరి మధ్య ఏదో ఒక రకమైన చర్చలు సాగుతున్న మాట నిజమేనని తేల్చి చెప్పారు. పీకే గత రెండు నెలల్లో రెండుసార్లు హైదరాబాద్ సందర్శించి కవితతో సమావేశాలు జరిపారని, సంక్రాంతి సందర్భంగా, చర్చలు దాదాపు ఐదు రోజుల పాటు కొనసాగాయని తెలిపారు. ఈ చర్చల్లో ప్రతిపాదిత రాజకీయ పార్టీ నిర్మాణం, పనితీరుపై దృష్టి సారించారని తెలుస్తోంది.

## ఇంకెన్నాళ్లీ డ్రామాలు

**ఫోన్ ట్యాపింగ్ పేరుతో కాలయాపనలు**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ చురకలు**

కరీంనగర్, జనవరి 20 (ఈవార్తలు): ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ పేరుతో ఇంకెన్నాళ్లు డ్రామాలు ఆడతారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. ఈ కేసులో మంగళవారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావును సిట్ అధికారులు విచారించడంపై ఆయన స్పందించారు. ఫోన్ ట్యాపింగ్‌కు కారకులైన ఒక్క నాయకుడినైనా అరెస్టు చేశారా అని తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులైన తండ్రీకొడుకులను ఎందుకు విచారించట్లేదు తన ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని హరీశ్ రావు గతంలో చెప్పారు. చాలా రోజులు ఆయన ఫోన్ కూడా మాట్లాడని విషయం మీకు తెలియదా రెండేళ్లుగా సాగుతున్న విచారణలో కొండను తవ్వి కనీసం ఎలుకను కూడా పట్టలేకపోయారు. కేసీఆర్ సర్కార్ మాదిరిగానే ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు ఫోన్ ట్యాపింగ్ కేసును వాడుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారుల్ని వెంటనే అరెస్టు చేయాలి' అని కేంద్ర మంత్రి డిమాండ్ చేశారు.

## స్లీపర్ బస్సు బోల్తా.. 12 మందికి గాయాలు

కొత్తగూడెం, జనవరి 20 (ఈవార్తలు): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రైవేటు బస్సు బోల్తా పడింది. దమ్మపేట మండలం గుట్టుగూడెం దగ్గర కేవీఆర్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు బ్రేక్ ఫెయిలైంది. దీంతో రోడ్డు పక్కన పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 12 మంది గాయపడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో 43 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది.

## కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

**సెన్సెక్స్ 1,065 పాయింట్లు పతనం**

**353 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ**



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయంగా పెరుగుతున్న ఉద్రిక్తతలు, కంపెనీల మూడో త్రైమాసిక (క్యూ3) ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో సూచీలు కుప్పకూలాయి. రోజంతా అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎసచవతీతీచ సెన్సెక్స్ 1065.71 పాయింట్లు నష్టపోయి 82,180.47 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎనచవతీతీచసచవతీతీచ నిఫ్టీ 353 పాయింట్లు కోల్పోయి 25,232.5 వద్ద ముగిసింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మినహా సెన్సెక్స్‌లోని అన్ని ప్రధాన షేర్లు నష్టాల్లోనే ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, ఎం అండ్ ఎం, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా స్టీల్ వంటి షేర్లు భారీగా పతనమయ్యాయి. అన్ని రంగాల సూచీలు నష్టాల్లోనే ట్రేడ్ అయ్యాయి. నిఫ్టీ రియాల్టీ సూచీ ఏకంగా 5 శాతానికి పైగా పతనం కాగా, నిఫ్టీ ఆటో 2.56 శాతం, నిఫ్టీ ఐటీ 2.06 శాతం చొప్పున నష్టపోయాయి. బెంచ్‌మార్క్ సూచీలతో పోలిస్తే మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు మరింత ఎక్కువగా పతనమయ్యాయి. నిఫ్టీకి 25,100 - 25,150 స్థాయిల్లో తక్షణ మద్దతు ఉందని, ఈ స్థాయిని నిలబెట్టుకుంటే తిరిగి పుంజుకునే అవకాశం ఉంటుందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. మరోవైపు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 90.90 వద్ద స్థిరంగా కొనసాగింది. నాటో దేశాల మధ్య ఉద్రిక్తతల కారణంగా మార్కెట్ సెంటిమెంట్ బలహీనంగా ఉంది. రాబోయే కేంద్ర బడ్జెట్, యూఎస్ ఫెడ్ పాలసీ నిర్ణయం తర్వాత రూపాయి కదలికల్లో మార్పులు రావచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.




# జగిత్యాలలో పోపా క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్, జనవరి 20 (ఈవార్తలు): జగిత్యాల జిల్లా పద్మశాలి ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (పోపా) 2026 క్యాలెండర్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి, జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి ఆవిష్కరించారు. మంగళవారం జగిత్యాల పద్మశాలి సంఘం భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ చంద్ర, జగిత్యాల జిల్లా పోపా అధ్యక్షుడు కొక్కుల రాజేశ్, ప్రధాన కార్యదర్శి దండే గోవర్ధన్, పోపా గౌరవ అధ్యక్షుడు ఏవీఎన్ రాజు, జగిత్యాల పోపా పట్టణ అధ్యక్షులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అనుమల్ల కృష్ణహరి, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు భోగ గంగాధర్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ ఉపాధ్యక్షుడు భోగ రాజ్ కుమార్, సాంబరి కళావతి, పద్మశాలి సేవా సంఘం సభ్యులు, కుల బంధువులు పాల్గొన్నారు.

## కొండగట్టు వద్ద టవేరా బోల్తా.. 14 మందికి గాయాలు

మల్యాల, జనవరి 20 (ఈవార్తలు): జగిత్యాల జిల్లా కొండగట్టు సమీపంలో మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. టవేరా కారు అదుపు తప్పి కల్వర్ట్ వద్ద బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న మొత్తం 14 మందికి గాయాలు కాగా, అందులో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మరో తొమ్మిది మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. బ్రేక్ ఫెయిల్ కావడంతోనే ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## మహిళలపై అసభ్య పదజాలం

**నలుగురిపై కేసు నమోదు**

మల్యాల, జనవరి 20 (ఈవార్తలు): మద్యం సేవించి మహిళలను అసభ్యపదజాలంతో తిట్టిన నలుగురిపై మల్యాల పోలీసులు కేసు నమోదు చేశారు. సారంగాపూర్‌కు చెందిన దండుగుల లక్ష్మి కుటుంబం కొండగట్టులో భోజనం చేస్తుండగా, భగత్ అనే వ్యక్తితో పాటు మరో నలుగురు మద్యం సేవించి వచ్చి, అసభ్య పదజాలంతో దూషించారు. ఫోన్లలో వీడియోలు తీసి, చంపుతామని బెదిరించారని బాధితురాలు మల్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ఎస్సై నరేశ్ కుమార్ దర్యాప్తు చేపట్టారు.

## అంజన్న దర్శనానికి భక్తులు బారులు

మల్యాల, జనవరి 20 (ఈవార్తలు): జగిత్యాల జిల్లా కొండగట్టు అంజన్న క్షేత్రం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. మేడారం జాతర సమీపిస్తున్న నేపథ్యంలో అంజన్న క్షేత్రానికి భక్తుల తాకిడి పెరిగింది. వివిధ జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. స్వామి వారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. భక్తుల రద్దీతో ఘాట్ రోడ్డుపై వాహనాలు కాసేపు నిలిచిపోయాయి. ఆలయంలో ఏర్పాట్లను ఈవో శ్రీకాంతరావు పరిశీలించారు. భక్తుల సంఖ్య పెరగడంతో ట్రాఫిక్‌ను పోలీసులు క్రమబద్ధీకరించారు.

## ‘సత్యం’ కేసులో 213 మందికి ఈడీ కోర్టు నోటీసులు

**మరోసారి తెరపైకి సత్యం కుంభకోణం కేసు**

హైదరాబాద్, జనవరి 20 (ఈవార్తలు): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను, దేశ కార్పొరేట్ రంగాన్ని కుదిపేసిన సత్యం కంప్యూటర్స్ కుంభకోణం మరోసారి వార్తల్లోకి వచ్చింది. ఈ స్కామ్‌తో ముడిపడి ఉన్న జన్వాడ భూముల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ప్రత్యేక కోర్టు.. సత్యం వ్యవస్థాపకుడు బైర్రాజు రామలింగరాజు, ఆయన కుటుంబ సభ్యులు నందిని రాజు, తేజ రాజులతో పాటు మొత్తం 213 మందికి నోటీసులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఈడీని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసులో ఏ-153గా ఉన్న శతభిష కంపెనీలో డైరెక్టర్‌గా పనిచేసిన అభినవ్ అల్లాడి (ఏ-12) అనే వ్యక్తి ఇటీవల ఈడీ కోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో ఈ వ్యవహారం మళ్లీ మొదటికొచ్చింది. జన్వాడ భూముల కొనుగోళ్లలో జరిగిన మోసపూరిత లావాదేవీల గురించి తనకు పూర్తి సమాచారం తెలుసని, తన వాంగ్మూలాన్ని సాక్షిగా నమోదు చేసుకోవాలని ఆయన కోర్టును అభ్యర్థించారు. సత్యం స్కామ్ ద్వారా వచ్చిన వేల కోట్ల రూపాయలను హైదరాబాద్ శివార్లలోని విలువైన భూముల కొనుగోలుకు మళ్లించారని ఆయన తన పిటిషన్‌లో ఆరోపించారు. ప్రధానంగా, శంషాబాద్ సమీపంలోని జన్వాడ గ్రామ పరిధిలో సర్వే నంబర్లు 306 నుంచి 316 మధ్య ఉన్న సుమారు 90 ఎకరాల భూమిని శతభిష కంపెనీ, దాని డైరెక్టర్లు మోసపూరితంగా కొనుగోలు చేశారని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ భూముల ప్రస్తుత మార్కెట్ విలువ రూ.5,000 కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. కొందరు ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులతో కుమ్మక్కై, రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి బినామీ లావాదేవీలకు పాల్పడ్డారని ఆరోపించారు. మనీ లాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం ఈ భూములను నేరపూరిత ఆస్తులుగా గుర్తించాల్సి ఉన్నప్పటికీ, ఈడీ అధికారులు కొందరితో కుమ్మక్కై అలా చేయలేదని వాదించారు. ఈ మోసంలో తాను కూడా బాధితుడినేనని, అసలు భూ యజమానులతో ఒప్పందాలు చేసుకుని తాను కూడా నష్టపోయానని అభినవ్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన వాదనలు విన్న న్యాయస్థానం, ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది. 2009లో వెలుగుచూసిన సత్యం కంప్యూటర్స్ కుంభకోణంలో కంపెనీ ఖాతాలను తారుమారు చేసి, షేర్ల ధరలను కృత్రిమంగా పెంచి రామలింగరాజు భారీ మోసానికి పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈ కేసులో ఆయనకు జైలు శిక్ష కూడా పడింది. ఇప్పుడు జన్వాడ భూముల రూపంలో ఈ కేసు మళ్లీ తెరపైకి రావడం సర్వత్రా ఆసక్తిని రేపుతోంది.




## ఏపీకి 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి

**ఆర్ఎంజెడ్ రూ.83 వేల కోట్ల పెట్టుబడులు**

**దావోస్‌లో ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రకటన**

దావోస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీ పెట్టుబడి సమీకరణ దిశగా కీలక ముందడుగు పడింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా రాష్ట్ర ప్రభుత్వం భారీ ఒప్పందం కుదుర్చుకుంది. ప్రముఖ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఆర్ఎంజెడ్ గ్రూప్‌తో 10 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 83,000 కోట్లు) వ్యూహాత్మక భాగస్వామ్యం కుదిరినట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ మంగళవారం ప్రకటించారు. ఈ పెట్టుబడి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా విశాఖపట్నంలో 10 మిలియన్ చదరపు అడుగుల (1 కోటి చ.అ.) విస్తీర్ణంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ పార్క్‌ను ఏర్పాటు చేయనున్నారు. దీంతో పాటు 1 గిగావాట్ సామర్థ్యంతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్‌ను కూడా నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టులతో విశాఖ నగరాన్ని కీలకమైన డిజిటల్, జీసీసీ, ఏఐ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రాంతీయ సమాన అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ రాయలసీమలో 1,000 ఎకరాల విస్తీర్ణంలో భారీ ఇండస్ట్రియల్, లాజిస్టిక్స్ పార్క్‌ను కూడా ఈ భాగస్వామ్యంలో భాగంగా అభివృద్ధి చేయనున్నారు. ఇది రాయలసీమ పారిశ్రామిక ప్రగతికి ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఈ ఒప్పందంపై మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. “రాష్ట్ర ప్రభుత్వ స్పష్టమైన విధానాలు, పనులను కచ్చితంగా పూర్తిచేసే సామర్థ్యం, వేగంగా వ్యాపార అనుమతులు ఇవ్వడంలో మా నిబద్ధతే ఈ భారీ పెట్టుబడికి కారణం” అని వివరించారు. ఐటీ, డేటా సెంటర్లు, తయారీ, లాజిస్టిక్స్ రంగాల్లో ఈ పెట్టుబడితో రాష్ట్ర ముఖచిత్రం మారుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## రామాలయానికి 2 కోట్ల విరాళం

నంద్యాల, జనవరి 20 (ఈవార్తలు): ఏపీలోని నంద్యాల జిల్లా, ప్యాపిలి మండలం, జయదుర్గం గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్నారు. సంతానం లేని బొచ్చు పెద్ద వీరభద్రుడు, వెంకటేశ్వరమ్మ దంపతులు తమకు చెందిన సుమారు రూ. 2 కోట్ల విలువైన ఆస్తిని మాధవరం రామాలయానికి విరాళంగా అందజేశారు. గ్రామ పెద్దల సమక్షంలో ఆస్తికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను అధికారికంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వృద్ధ దంపతుల సేవా నిరతిని కొనియాడుతూ, గ్రామంలో ఊరేగించి ఘనంగా సత్కరించారు.

# ఏపీకి ‘గ్రీన్ కవర్’

**ప్రాజెక్టుకు పవన్ ఆదేశాలు**

**ఉగాదిలోపు యాక్షన్ ప్లాన్**

అమరావతి, జనవరి 20 (ఈవార్తలు): ఏపీలో 50 శాతం పచ్చదనం పెంపే లక్ష్యంగా చేపట్టిన ‘గ్రీన్ కవర్’ ప్రాజెక్టును ఉగాది నుంచి అమలు చేయాలని, ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలను (యాక్షన్ ప్లాన్) పండుగలోపు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఈ బృహత్ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖలూ త్రికరణ శుద్ధిగా పాలుపంచుకోవాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో ‘50% గ్రీన్ కవర్’ ప్రాజెక్టుపై అటవీ, పర్యావరణ శాఖలతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 2047 నాటికి రాష్ట్ర భూభాగంలో 50 శాతం పచ్చదనం నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 30 శాతం పచ్చదనం ఉండగా, వచ్చే నాలుగేళ్లలో దీనిని 37 శాతానికి పెంచాల్సి ఉందని, ఇందుకోసం




9 లక్షల హెక్టార్లలో మొక్కలు నాటాలని వివరించారు. ఈ యజ్ఞంలో అన్ని శాఖలు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పవన్ సూచించారు. పరిశ్రమల శాఖ కాలుష్యాన్ని నియంత్రించే మొక్కలు నాటాలని, తీర ప్రాంతాల్లో ఉప్పునీటిని, పెనుగాలులను తట్టుకునే స్థానిక జాతుల మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు. ‘గ్రేట్ గ్రీన్ వాల్’ ప్రాజెక్టును కూడా సమర్థంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. రైతుల భూముల్లో వారికి దీర్ఘకాలిక ప్రయోజనాలు అందించే పండ్ల మొక్కలు, కాలువ గట్ల వెంబడి మొక్కలు నాటేలా ప్రణాళికలు రూపొందించాలని కోరారు. సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, బడ్జెట్ కేటాయింపులపై ఆయనతో చర్చిస్తానని పవన్ అన్నారు. ఫిబ్రవరి 5న జరిగే తదుపరి సమావేశానికి పూర్తిస్థాయి ప్రణాళికలతో రావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పలువురు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, శాఖాధిపతులు పాల్గొన్నారు.

## ‘ఆంధ్రజ్యోతి’ భూములపై చర్యలు తీసుకుంటాం

**మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ వార్నింగ్**

విశాఖపట్నం, జనవరి 20 (ఈవార్తలు): ‘అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు చంద్రబాబు ఆంధ్రజ్యోతికి భూములు కేటాయించారు’ అని వైసీపీ నేత, ఏపీ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు. చంద్రబాబు పాలనలో ఏపీ ప్రజలు సంతోషంగా లేరని, వైసీపీ హయాంలో జరిగిన అభివృద్ధినే ఇప్పుడు కూటమి నేతలు దావోస్ లో చెప్పుకుంటున్నారేమోనని ఎద్దేవా చేశారు. ఆంధ్రజ్యోతి సొంత సంస్థ కాబట్టి ఇష్టానుసారంగా భూములు కేటాయించారని ఆరోపించిన అమర్నాథ్... తమ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ఆ భూ కేటాయింపుపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. నిబంధనల ప్రకారం భూ కేటాయింపు జరపాలని కోర్టు చెప్పినా పట్టించుకోలేదని ఆరోపించారు. విశాఖ నగరంలో భూములను పప్పు బెల్లాల్లా పంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్, హైదరాబాద్ నగరం, భోగాపురం ఎయిర్ పోర్ట్ వంటి ప్రాజెక్టులను తనవేనని చంద్రబాబు చెప్పుకోవడం క్రెడిట్ చోరీకేనని అన్నారు. దావోస్ పర్యటన చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్ తో కాకుండా టీడీపీ బ్యాండ్ మేళంతో జరిగిందని, అక్కడికి వెళ్లి రాజకీయ ప్రచారమే చేస్తున్నారని వ్యాఖ్యానించారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి దావోస్ వెళ్లి సొంత డప్పు కొట్టుకోవడం రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ కు నష్టం అని అన్నారు. వైఎస్ కుటుంబంపై మాట్లాడే అర్హత టీడీపీ నేతలకు లేదని, ఎన్టీఆర్ పేరుతోనే వారు రాజకీయంగా నిలబడ్డారని విమర్శించారు. గతంలో చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని చెబుతూ, వాటిని నిరూపిస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు.



## నన్ను కాపాడటానికి ఎవరూ లేరు: రేణూదేశాయ్

హైదరాబాద్, జనవరి 20 (ఈవార్తలు): వీధి కుక్కలను చంపడంపై గళమెత్తిన నటి రేణూ దేశాయ్ మరోసారి భావోద్వేగంగా స్పందించారు. తనను కాపాడటానికి ఎవరూ లేరంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ అంశంపై తాను చేసిన వ్యాఖ్యలకు తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయని, అయినా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని రేణు స్పష్టం చేశారు. కాశీలో గంగానదిలో బోటింగ్ చేస్తున్న వీడియోను షేర్ చేసిన ఆమె, “నన్ను కాపాడటానికి అమ్మానాన్న, అన్నయ్య, భర్త ఎవరూ లేరు. అయినా నా తప్పు లేకపోయినా ఎంతోమంది నన్ను విమర్శిస్తున్నారు. వాటికి తిరిగి సమాధానం చెప్పే ఉద్దేశం నాకు లేదు. నేను నమ్మే భగవంతుడికే నా బాధ చెప్పుకుంటాను. ఆయన నా ప్రార్థనలు వింటాడన్న విశ్వాసం ఉంది. నేను తరచూ కాశీకి ఎందుకు వస్తానో ఇప్పుడు అర్థమవుతుందేమో” అంటూ భావోద్వేగంగా రాసుకొచ్చారు. అలాగే వీధి కుక్కల విషయంలో తన పోరాటం కొనసాగుతుందని రేణూ మరోసారి స్పష్టం చేశారు. “నేను ఎప్పుడూ నా వ్యక్తిగత హక్కుల కోసం పోరాడలేదు. కానీ, కొన్ని కుక్కల తప్పు కారణంగా వందల సంఖ్యలో వాటిని చంపడం సరైన నిర్ణయం కాదు. ఈ విషయాన్ని సమాజం అర్థం చేసుకునే వరకూ నా పోరాటం ఆగదు” అని తేల్చిచెప్పారు. తాను ఒక రాజకీయ పార్టీలో చేరనున్నట్లు వచ్చిన వార్తలను కూడా ఆమె ఖండించారు. తనకు అలాంటి ఉద్దేశం ఏమాత్రం లేదని స్పష్టతనిస్తూ, ఇది పూర్తిగా జంతు హక్కుల కోసం చేస్తున్న పోరాటమేనని రేణూ దేశాయ్ పేర్కొన్నారు.



## దావోస్‌లోనూ బాబు జగన్ భజనే

**కొరముట్ల శ్రీనివాసులు ఎద్దేవా**

విజయవాడ, జనవరి 20 (ఈవార్తలు): ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్కడికి వెళ్లినా మాజీ సీఎం జగన్ నామస్మరణే చేస్తున్నారని వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు తీవ్ర విమర్శలు చేశారు. దావోస్‌కు వెళ్లినా చంద్రబాబు జగన్ భజనే చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పాలనపై దృష్టి పెట్టకుండా జగన్ పేరు చెప్పడమే ప్రభుత్వానికి అలవాటైందన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో ల్యాండ్ మాఫియా, మైనింగ్ మాఫియా విపరీతంగా పెరిగిపోయాయని ఆరోపించారు. సంక్రాంతి పండుగ సమయంలో లిక్కర్ మాఫియా రెచ్చిపోయిందని... క్వార్టర్ పై ప్రభుత్వం పది రూపాయలు పెంచితే, మాఫియా మరో అరవై రూపాయలు పెంచి ప్రజలను దోచుకుందని మండిపడ్డారు. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి మద్యం అమ్మకాలు సాగించారన్నారు. మందా సాల్మన్ హత్యతో దేశమంతా ఉలిక్కిపడినా ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. జగన్‌కు ఓటేశారనే కారణంతో పిన్నెల్లి గ్రామంలో 1,500 కుటుంబాలను బహిష్కరించడం దుర్మార్గమని అన్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రి శాంతిభద్రతల విషయంలో పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా సరఫరా అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. చంద్రబాబు తన బినామీలకు వేల కోట్ల విలువైన భూములను దోచి పెడుతున్నారని, ప్రజా సమస్యలను పక్కనపెట్టి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.



## సంక్రాంతికి విచ్చలవిడి అనుమతులు


**కూటమి ప్రభుత్వంపై వరుదు కల్యాణి మండిపాటు**

తాడేపల్లి, జనవరి 20 (ఈవార్తలు): ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి మండిపడ్డారు. సంక్రాంతి పండుగను అడ్డుపెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా కోడి పందాలు, క్యాసినోలు, రికార్డింగ్ డ్యాన్సులకు విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. ఇది పాలనా వైఫల్యానికి నిదర్శనమని ఆమె విమర్శించారు. మహిళల బట్టలు విప్పి నాట్యాలు చేయాలంటూ కూటమి నేతలు బూతులు మాట్లాడుతున్నా, వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని హోంమంత్రి అనితను ప్రశ్నించారు. నడిరోడ్డుపై నిందితులను ఊరేగించే ధైర్యం లేదని ఎద్దేవా చేశారు. కూటమి నేతలకు ఒక న్యాయం, వైసీపీ నేతలకు మరో న్యాయమా అంటూ వరుదు కల్యాణి నిలదీశారు. కూటమి పాలన అంటే క్యాసినో పాలనగా మారిపోయిందని, రికార్డింగ్ డ్యాన్సులకు ఆంధ్రప్రదేశ్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మండిపడ్డారు. మేక లేదా కేక్ కట్ చేస్తే కేసులు పెడుతున్న ప్రభుత్వం... మనిషి పీక కోసినా, మహిళలను అవమానించినా ఒక్క కేసు కూడా నమోదు చేయలేదని దుయ్యబట్టారు. ఈ విషయాలపై హోంమంత్రి అనిత తక్షణమే ప్రజలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీడీపీ అంటే తెలుగుదేశం కాదని, “తెలుగుదేశం డర్టీ పాలన”గా మారిందని వ్యాఖ్యానించారు.

## మా తీర్పుపైనే ధిక్కారమా

**మేనకా గాంధీపై సుప్రీం తీవ్ర ఆగ్రహం**

న్యూఢిల్లీ: వీధి కుక్కల అంశానికి సంబంధించిన కోర్టు ఆదేశాలను విమర్శిస్తూ కేంద్ర మాజీ మంత్రి మేనకా గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వీధి శునకాలపై ఇచ్చిన తీర్పుపై మేనకా గాంధీ చేసిన విమర్శలను సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఆమె కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని పేర్కొంది. వీధి శునకాల అంశంపై సుప్రీంకోర్టు నేడు మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా మేనకా గాంధీ విమర్శలపై అసహనం వ్యక్తం చేసింది. ఆమె ఎలాంటి ఆలోచన లేకుండా అందరిపై అన్ని రకాల వ్యాఖ్యలు చేశారని మండిపడింది. కోర్టు ఆచితూచి వ్యవహరించాలని మేనకా గాంధీ తరఫు న్యాయవాది చెప్పడాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. అసలు మీ క్లయింటు మేనకా గాంధీ ఎలాంటి వ్యాఖ్యలు చేశారో తెలుసా ఆమె పాడ్‌కాస్ట్‌ను విన్నారా ఎలాంటి ఆలోచన లేకుండా ఆమె అందరిపై వ్యాఖ్యలు చేశారని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమె వ్యాఖ్యలు కోర్టు ధిక్కారమేనని, కానీ న్యాయస్థానం ఔన్నత్యం దృష్ట్యా ఆమెపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని స్పష్టం చేసింది. కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు వీధి శునకాల సమస్యను కట్టడి చేసేందుకు ఆమె ఎంత బడ్జెట్ కేటాయించారని సుప్రీంకోర్టు మేనకా గాంధీ తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. శునకాలకు ఆహారం పెట్టే వారిని బాధ్యులుగా చేయాలని న్యాయస్థానం తేల్చిగా చెప్పలేదని, సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వ్యాఖ్యానించిందని అన్నారు.




## నిధుల సమీకరణకు తోడ్పాటు

అంకుర సంస్థల ఎదుగుదలకు ప్రధాన అడ్డంకి అయిన నిధుల సమీకరణకు తోడ్పడేందుకు పలు పథకాలు అమలవుతున్నాయి. స్టార్టప్‌లలో పెట్టుబడి పెట్టే సెబీ రిజిస్ట్రేషన్ కలిగిన ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్(ఏఐఎఫ్)ల కోసం రూ.10 వేల కోట్లతో ఫండ్ ఆఫ్ ఫండ్స్ ఫర్ స్టార్టప్స్(ఎఫ్ఎఫ్ఎస్)ను డీపీఐఐటీ కేటాయించింది. స్టార్టప్‌లకు తనఖా లేకుండా రుణాలు అందించేందుకు నేషనల్ క్రెడిట్ గ్యారెంటీ ట్రస్టీ కంపెనీ(ఎన్‌సీజీటీసీ) ద్వారా క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ ఫర్ స్టార్టప్స్‌ను అమలు చేస్తోంది. స్టార్టప్‌లకు ఆరంభ దశలో నిధులు అందించేందుకు రూ.945 కోట్లతో స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీమ్ ప్రారంభించింది.

## స్టార్టప్‌ల కోసం డిజిటల్ వేదికలు

అంకుర సంస్థలు ఇన్వెస్టర్లు, మెంటార్లు, ఇంక్యుబేటర్లతో అనుసంధానమయ్యేందుకు స్టార్టప్ ఇండియా హబ్ అనే డిజిటల్ వేదికను కేంద్రం ప్రారంభించింది. అంకుర సంస్థల ఫౌండర్లు ఆయా రంగాల నిపుణులు, వ్యాపారవేత్తల మార్గదర్శకం పొందేందుకు నేషనల్ మెంటార్‌షిప్ పోర్టల్(మార్గ్), ఫౌండర్లను, ఇన్వెస్టర్లను అనుసంధానం చేసేందుకు స్టార్టప్ ఇండియా ఇన్వెస్టర్ కనెక్ట్ పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. స్టార్టప్ అనుకూల విధానాలను అమలు చేసే రాష్ట్రాలకు ర్యాంకింగ్‌లు నిర్ణయిస్తూ ప్రోత్సహిస్తోంది.

## స్టార్టప్‌ల కోసం మరిన్ని పథకాలు

దేశంలో స్టార్టప్‌లకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపయోగపడే అనేక పథకాలను కేంద్రం అమలు చేస్తోంది. అటల్ ఇన్నొవేషన్ మిషన్, జెన్-నెక్ట్స్ సపోర్ట్ ఫర్ ఇన్నొవేటీవ్ స్టార్టప్స్(జెనెసిస్), టెక్నాలజీ ఇంక్యుబేషన్ అండ్ డెవెలప్‌మెంట్ ఫ్ ఎంటర్‌ప్రెన్యూర్స్(ట్రైడ్), ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ స్టార్టప్ హబ్, నేషనల్ ఇనిషియేటీవ్ ఫర్ డెవెలపింగ్ అండ్ హార్నెసింగ్ ఇన్నొవేషన్(నిధి), స్టార్టప్ విలేజ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రామ్, ఆస్పైర్, పీఎంఈజీపీ వంటి పథకాలు స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్నాయి.



## చిన్న నగరాల నుంచీ..

దేశంలో స్టార్టప్‌లకు హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ, బెంగళూరు, ముంబై, చెన్నై ప్రధాన కేంద్రాలుగా ఉన్నాయి. అయితే, పెద్ద నగరాలే కాకుండా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనూ ఎక్కువగా అంకుర సంస్థలు ఏర్పాటవుతున్నాయి. డీపీఐఐటీ గుర్తించిన అంకుర సంస్థల్లో దాదాపు 50 శాతం చిన్న పట్టణాల్లో నెలకొల్పినవే. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లోనూ స్టార్టప్‌ల ఏర్పాటు పెరుగుతోంది. వీటిని ప్రోత్సహించేందుకూ కేంద్రం పలు పథకాలు అమలు చేస్తోంది.

యువ మెదళ్లలో పుట్టే ఆలోచనలు.. అంకుర సంస్థలుగా మారి వ్యాపార ముఖచిత్రాన్ని మార్చేయవచ్చు. కఠినమైన సమస్యలకూ సులువైన పరిష్కారాలను చూపించవచ్చు. వేల కోట్ల విలువైన కంపెనీలుగా ఎదగొచ్చు. భారత్‌లో తయారైన ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేయవచ్చు. అయితే, ఇందుకు కావాల్సిందల్లా ఆలోచనలను అంకుర సంస్థలుగా మార్చే ప్రోత్సాహం. వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునేందుకు తోడ్పాటు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ ముందుచూపు ఇప్పుడు సత్ఫలితాలను ఇస్తోంది. 2016 జనవరి 16న కేంద్రం ప్రారంభించిన స్టార్టప్ ఇండియా కార్యక్రమం.. ప్రపంచంలోని ప్రధాన స్టార్టప్ వ్యవస్థలలో ఒకటిగా భారత్‌ను నిలిపింది. వేలాది అంకుర సంస్థలకు సమగ్ర సహకారాన్ని అందించి, వాటి అభివృద్ధికి దోహదపడింది.

| దేశంలో స్టార్టప్‌ల లెక్కలు | 2,10,137 డీపీఐఐటీ గుర్తించిన స్టార్టప్‌లు | |
|---|---|---|
| | | ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనివి - 50 శాతం |
| | | మహిళల భాగస్వామ్యం కలిగినవి - 45 శాతం |
| | | స్టార్టప్‌లు కల్పించిన ఉద్యోగాలు - 21 లక్షలు |

# స్టార్టప్.. యూత్‌కు కేరాఫ్!

## స్టార్టప్ ఇండియా కార్యక్రమానికి దశాబ్దం




- వందలాది అంకురాలకు కేంద్రం ప్రోత్సాహం
- మార్గదర్శకం, నిధులతో ఎదుగుదలకు తోడ్పాటు
- దేశ ఆర్థికాభివృద్ధిలోనూ స్టార్టప్‌ల కీలకపాత్ర
- అంకురాలకు ప్రధాన కేంద్రంగా హైదరాబాద్

### స్టార్టప్‌లకు సహాయకారి

స్టార్టప్ ఇండియా కార్యక్రమ బాధ్యతలను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నెల్ ట్రేడ్(డీపీఐఐటీ) చూస్తోంది. అంకుర సంస్థల మార్గదర్శకం అందించడం, నిధుల సమీకరణకు, మార్కెట్ సౌలభ్యాన్ని కల్పించడం, వ్యాపార కార్యకలాపాలు విస్తరించడం కోసం స్టార్టప్ ఇండియా కార్యక్రమం కింద పలు పథకాలను అమలు చేస్తుండటంతో పాటు డిజిటల్ వేదికలను ప్రారంభించింది.





## తమిళనాడు అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్

చెన్నై: తమిళనాడు అసెంబ్లీలో మరో వివాదం రేగింది. అసెంబ్లీ సమావేశాలను ప్రారంభించి ప్రసంగించాల్సిన గవర్నర్ మధ్యలోనే వెళ్లిపోయారు. సభలో జాతీయ గీతం పాడాలని కోరినా సభాపతి వినిపించుకోలేదని లోక్‌భవన్ వెల్లడించింది. దేశంలోని అన్ని శాసన సభలలో గవర్నర్ ప్రసంగానికి ముందు జాతీయ గీతాలాపన చేయడం సంప్రదాయంగా కొనసాగుతోందని, స్టాలిన్ సర్కారు మాత్రం ఈ సంప్రదాయాన్ని బ్రేక్ చేస్తోందని పేర్కొంది. దీనికి నిరసనగా గవర్నర్ ఆర్.ఎన్.రవి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసినట్లు సమాచారం. ఈ పరిణామాలపై గవర్నర్ కార్యాలయం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేసింది. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నేపథ్యంలో సభలో జాతీయ గీతాన్ని పాడకుండా ప్రభుత్వం అవమానించిందని లోక్ భవన్ విమర్శించింది. ప్రాథమిక రాజ్యాంగ విధిని విస్మరించిందని, గవర్నర్ ప్రసంగించడానికి వెళ్లిన సమయంలో మైక్‌ను పదేపదే ఆపివేశారని ఆరోపించింది. అసెంబ్లీలో తరచూ జాతీయగీతాన్ని అవమానిస్తుండడాన్ని సహించలేక గవర్నర్ సభలో నుంచి వెళ్లిపోయారని తెలిపింది. ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగ కాపీలో అసత్య, నిరాధారమైన ప్రకటనలు ఉండడంతో ఆ కాపీని చదవడానికి గవర్నర్ నిరాకరించినట్లు పేర్కొంది. రాష్ట్రంలో దళితులపై జరుగుతోన్న దారుణాలు, మహిళలపై లైంగిక హింస వంటి సమస్యల గురించి ప్రసంగ కాపీలో ప్రస్తావించలేదని లోక్‌భవన్ తన ప్రకటనలో ఆరోపించింది.

# టీసీఎల్‌కు సోనీ టీవీలు

**సంచలన నిర్ణయం తీసుకున్న దిగ్గజ కంపెనీ**


**హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్ విభాగంలో 51 శాతం వాటా విక్రయం**

**అయితే, సోనీ, బ్రావియా బ్రాండింగ్‌తోనే టీవీల అమ్మకం**



న్యూఢిల్లీ: ప్రముఖ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం సోనీ సంచలన నిర్ణయం తీసుకుంది. తన ప్రఖ్యాత హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్ వ్యాపారాన్ని చైనాకు చెందిన టీసీఎల్ ఎలక్ట్రానిక్స్ హోల్డింగ్స్ లిమిటెడ్‌కు అప్పగించనున్నట్లు మంగళవారం ప్రకటించింది. ఇందులో భాగంగా సోనీ బ్రావియా టీవీ బ్రాండ్‌తో సహా, తన హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్ విభాగంలో 51 శాతం మెజారిటీ వాటాను టీసీఎల్‌కు విక్రయించనుంది. ఈ ఒప్పందం ప్రకారం, ఇరు కంపెనీలు కలిసి ఒక జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయనున్నాయి. ఇది 2027 ఏప్రిల్ నుంచి కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉంది. భవిష్యత్తులో టీవీలు సోనీ, బ్రావియా బ్రాండింగ్‌తోనే మార్కెట్లోకి వస్తాయి. అయితే, వాటిలో ఉపయోగించే డిస్‌ప్లే టెక్నాలజీ మాత్రం టీసీఎల్‌కు చెందినదిగా ఉంటుంది. తక్కువ లాభదాయకత ఉన్న టెలివిజన్ తయారీ రంగం నుంచి వైదొలగడంలో భాగంగానే జపాన్ కంపెనీ అయిన సోనీ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఏర్పాటు ద్వారా తయారీ ఖర్చులు, నష్టాలను తగ్గించుకుంటూనే, ప్రపంచవ్యాప్తంగా తమ బ్రాండ్‌కు ఉన్న గుర్తింపును నిలుపుకోవచ్చని సోనీ భావిస్తోంది. ప్లేస్టేషన్ వ్యాపారంతో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సోనీ, కొంతకాలంగా సంప్రదాయ ఎలక్ట్రానిక్స్ నుంచి అధిక లాభాలు వచ్చే విభాగాలపై దృష్టి సారిస్తోంది. మరోవైపు, చైనాకు చెందిన అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ సంస్థల్లో ఒకటైన టీసీఎల్, ఇటీవలి కాలంలో ప్రపంచ మార్కెట్లో వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటికే అమెరికాలో బడ్జెట్ టీవీ బ్రాండ్‌గా ఎదిగిన ఈ సంస్థ, బ్లాక్‌బెర్రీ, ఆల్కాటెల్ వంటి బ్రాండ్లను కూడా లైసెన్స్ కింద నడుపుతోంది. ఈ ఒప్పందం ద్వారా సోనీ బ్రాండ్ ఇమేజ్‌ను ఉపయోగించుకుని ప్రీమియం టీవీ సెగ్మెంట్‌లో తమ స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని టీసీఎల్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా వినియోగదారులకు మరింత మెరుగైన అనుభూతిని అందిస్తామని సోనీ, టీసీఎల్ ప్రతినిధులు తెలిపారు.

# శబరిమల ఆలయం మూసివేత




శబరిమల: కేరళలోని ప్రఖ్యాత శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో రెండు నెలలకు పైగా సాగిన మండల-మకరవిళక్కు వార్షిక తీర్థయాత్ర మంగళవారం ఉదయంతో ముగిసింది. సంప్రదాయబద్ధమైన పూజల అనంతరం ఉదయం 6:45 గంటలకు ఆలయ ద్వారాలను మూసివేసినట్లు ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు (టీడీబీ) ప్రకటించింది. ఆనవాయితీ ప్రకారం పందలం రాజకుటుంబ ప్రతినిధి పునర్తం నాళ్ నారాయణ వర్మ చివరి దర్శనం చేసుకున్న తర్వాత ఆలయాన్ని మూసివేశారు. అంతకుముందు ఉదయం 5 గంటలకు గణపతి హోమంతో నిత్య పూజలు ప్రారంభమయ్యాయి. ప్రధాన పూజారి (మేల్సాంతి) ఈడీ ప్రసాద్ నంబూద్రి, అయ్యప్ప స్వామి విగ్రహానికి విభూతి అభిషేకం నిర్వహించి, రుద్రాక్ష మాలతో అలంకరించారు. అనంతరం పవిత్రమైన 'హరివరాసనం' గానం తర్వాత గర్భగుడి తలుపులను మూసివేశారు. ఆలయ తాళపు చెవులను రాజకుటుంబ ప్రతినిధికి అప్పగించగా, ఆయన వాటిని శబరిమల పరిపాలనా అధికారి ఎస్. శ్రీనివాసన్‌కు అందజేశారు. నెలవారీ ఖర్చుల కోసం ఉంచే డబ్బుల సంచిని కూడా ఇదే సమయంలో అప్పగించడం ఇక్కడి సంప్రదాయం. ఇదే సమయంలో పవిత్ర తిరువాభరణాల తిరుగు ప్రయాణం కూడా మొదలైంది. 30 మంది సభ్యుల బృందం ఈ ఆభరణాలను తిరిగి పందలం ప్యాలెస్‌కు తీసుకువెళ్తోంది. ఈ బృందం ఈ నెల 23న పందలం చేరుకుంటుందని అధికారులు తెలిపారు. ఈ ఏడాది మండల-మకరవిళక్కు సీజన్ చాలా ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసిందని టీడీబీ అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. దేశ, విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా యాత్ర పూర్తయిందని తెలిపారు. పోలీసు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. తాజాగా ఆలయాన్ని మూసివేసినప్పటికీ, నెలవారీ పూజల కోసం ఫిబ్రవరిలో మళ్లీ తెరవనున్నారు. షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 12వ తేదీ సాయంత్రం 5 గంటలకు కుంభం మాసపు పూజల కోసం ఆలయాన్ని తెరిచి, ఫిబ్రవరి 17వ తేదీ రాత్రి 10 గంటలకు తిరిగి మూసివేస్తారు. ఈ సమయంలో భక్తులు దర్శనానికి రావొచ్చని టీడీబీ స్పష్టం చేసింది.



### కూతురి పెళ్లికి

## 3 కిలోల వెండి పత్రిక

**రూ. 25 లక్షలతో తండ్రి అపురూప కానుక**

జైపూర్: కూతురి పెళ్లిని చిరస్మరణీయం చేయాలని ఓ తండ్రి చూపిన ప్రేమ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. జైపూర్‌కు చెందిన శివ్ జోహ్రి, తన కుమార్తె శ్రుతి జోహ్రి వివాహానికి ఏకంగా 3 కిలోల స్వచ్ఛమైన వెండితో ఓ అద్భుతమైన శుభలేఖను తయారు చేశారు. దీని విలువ సుమారు రూ. 25 లక్షలు. ఒక్క మేకు లేదా స్క్రూ కూడా వాడకుండా 128 వెండి ముక్కలతో ఈ పత్రికను రూపొందించడం విశేషం. ఈ వెండి పత్రికపై 65 మంది దేవతామూర్తులను అత్యంత సుందరంగా చెక్కారు. పైన వినాయకుడి విగ్రహంతో పాటు 'శ్రీ గణేశాయ నమః' అని రాసి ఉంది. గణేశుడికి కుడివైపు పార్వతీదేవి, ఎడమవైపు పరమశివుడు కొలువై ఉండగా, వారి కింద లక్ష్మీదేవి, విష్ణుమూర్తి విగ్రహాలు ఉన్నాయి. శ్రీకృష్ణుడి జీవిత ఘట్టాలు, విష్ణువు దశావతారాలు, అష్టలక్ష్మి స్వరూపాలు, సూర్యభగవానుడు, వేంకటేశ్వరస్వామి వంటి అనేక దైవ స్వరూపాలు ఈ పత్రికపై దర్శనమిస్తాయి. ఈ పత్రికను తానే స్వయంగా ఏడాది పాటు శ్రమించి తయారు చేశానని తండ్రి శివ్ జోహ్రి తెలిపారు. దేవతలందరినీ కూడా ఆహ్వానించాలనుకున్నాను. ఆరు నెలల ఆలోచన తర్వాత ఈ ప్రత్యేకమైన శుభలేఖను తయారు చేయాలని నిర్ణయించుకుని, ఏడాది పాటు పనిచేశాను" అని ఆయన వివరించారు. పత్రిక మధ్యలో వధూవరులు శ్రుతి జోహ్రి, హర్ష్ సోనీ పేర్లను చెక్కారు. వారి పేర్ల చుట్టూ ఏనుగులు పూల వర్షం కురిపిస్తున్నట్టుగా డిజైన్ చేశారు. లోపలి భాగంలో సంప్రదాయ పత్రికల మాదిరిగానే ఇరు కుటుంబాల సభ్యుల పేర్లను కూడా వెండిపైనే ముద్రించారు.

## దావోస్‌లో ట్రంప్ విందు

దావోస్: దావోస్ పర్యటనలో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేయనున్న ప్రత్యేక విందుకు ఏడుగురు భారతీయ సీఈఓలకు ఆహ్వానం అందినట్లు సమాచారం. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు వివిధ దేశాధినేతలు, వ్యాపారవేత్తలు, రాజకీయ ప్రముఖులు తరలి వస్తున్నారు. ఆరేళ్ల తర్వాత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ సదస్సులో పాల్గొననుండటం విశేషం. ప్రపంచ ఆర్థిక సదస్సులో ఆయన పాల్గొనడం ఇది మూడోసారి. ట్రంప్ ఏర్పాటు చేయనున్న ఈ విందుకు టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, భారతీ ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ మిట్టల్, విప్రో సీఈఓ శ్రీని పల్లియా, ఇన్ఫోసిస్ సీఈఓ సలీల్ పరేఖ్, బజాజ్ ఫిన్ సర్వ్ సీఎండీ సంజీవ్ బజాజ్, మహీంద్రా గ్రూపు సీఈఓ అనీశ్ షా, జుబిలెంట్ భర్తియా గ్రూప్ సహ వ్యవస్థాపకుడు హరి భర్తియాలు హాజరయ్యే అవకాశం ఉంది.

## వయ్యారి చిత్రం




# 25న సలార్2 టీజర్?




కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో యాక్షన్ థ్రిల్లర్ ఫ్రాంఛైజీలో రాబోతున్న సీక్వెల్ ప్రాజెక్ట్ సలార్ 2. సీక్వెల్‌ను హోంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై విజయ్ కిరంగదూర్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. కాగా అభిమానులు, మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఇండియా మోస్ట్ ఎవెయిటెడ్ సీక్వెల్ సలార్ 2 టీజర్ కు టైం ఫిక్సయిందా అంటే నెట్టింట రౌండప్ చేస్తున్న తాజా కథనాలు అవుననే హింట్ ఇచ్చేస్తున్నాయి. తాజా టాక్ ప్రకారం సలార్ 2టీజర్ జనవరి 25న విడుదల చేసేందుకు రెడీ అవుతున్నారట మేకర్స్. ప్రస్తుతానికి ఇది అధికారిక వార్త ఏం కాకున్నా అభిమానులు మాత్రం ఈ అప్‌డేట్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. సలార్ 2లో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. శ్రియారెడ్డి, టిన్ను ఆనంద్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మాలీవుడ్ యాక్టర్ షైన్ టామ్ చాకో కీలక పాత్రలో నటిస్తున్నాడని వార్తలు రౌండప్ చేస్తుండగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



## బాసూ.. ఈజ్ బ్యాక్: అల్లు అర్జున్

మెగాస్టార్ చిరంజీవి నటించిన లేటెస్ట్ చిత్రం మన శంకర వరప్రసాద్ గారు సంక్రాంతి కానుకగా గ్రాండ్ రిలీజ్ అయ్యి బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ రన్ కొనసాగిస్తోంది. ఈ సినిమాను సామాన్య ప్రేక్షకుల నుంచి సెలబ్రిటీల వరకు పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. తాజాగా ఈ జాబితాలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా జాయిన్ అయ్యాడు. 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రంతో బాస్ ఈజ్ బ్యాక్.. ఈ సినిమాతో మెగాస్టార్ చిరంజీవి గారు థియేటర్లలో సందడి చేయడం చాలా సంతోషంగా ఉంది.. వెంకీ గౌడ పాత్రలో వెంకీ మామ ఇరగదీశాడని.. నయనతార, కేథరిన్ థ్రెసా తమదైన పర్ఫార్మెన్స్‌లతో మెప్పించారని.. ప్రతి పాట వినసొంపుగా ఉందని.. ఇక అనిల్ రావిపూడి ప్రతి సంక్రాంతికి వస్తారు.. హిట్టు కొడతారు.. రిపీటు.. అంటూ అల్లు అర్జున్ ఈ సినిమాపై పొగడ్తల వర్షం కురిపించారు.




## తారక్ ట్వీట్.. 'దండోరా' మోగింది!

రీసెంట్ గా మన తెలుగు సినిమా నుంచి వచ్చి మంచి టాక్ ను అందుకున్న చిత్రాల్లో శివాజీ, నవదీప్ అలాగే నందు తదితరులు ముఖ్య పాత్రల్లో నటించిన కుల ఘర్షణ డ్రామా 'దండోరా' ఒకటి. దర్శకుడు మురళికాంత్ తెరకెక్కించిన ఈ సినిమా థియేటర్స్ తర్వాత ఓటిటిలో విడుదల అయ్యింది. ఈ సినిమా హక్కులు అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకోగా అందులో ఇటీవల అందుబాటులోకి వచ్చి మంచి రెస్పాన్స్ కూడా అందుకుంది. అయితే ఈ సినిమాకి ప్రశంసలు అందగా, దీనిపై మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ చేసిన పోస్ట్ తో మరింత బూస్టప్ వచ్చింది అని చెప్పాలి. తారక్ చేసిన లేటెస్ట్ ట్వీట్ ఈ సినిమాని ప్రైమ్ వీడియోలో మరోసారి ట్రెండింగ్ లోకి తీసుకొచ్చింది. ఇది వరకే నెంబర్ 1 ట్రెండింగ్ లోకి వచ్చిన ఈ సినిమా తర్వాత టాప్ 5 దిగువకు వెళ్ళింది. కానీ ఎప్పుడైతే తారక్ ఈ సినిమా కోసం పోస్ట్ చేసాడో మళ్ళీ సీన్ కట్ చేస్తే ఇండియా వైడ్ గా టాప్ 2 లోకి వచ్చేసింది.




## చిరు ఎమోషనల్ పోస్ట్


బాక్సాఫీస్ వద్ద 'మన శంకరవరప్రసాద్ గారు' భారీ విజయాన్ని అందుకున్న సందర్భంగా చిరంజీవి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలుగు ప్రేక్షకులు, అభిమానులకు కృతజ్ఞతలు చెబుతూ ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. దశాబ్దాలుగా తన వెంట నిలబడిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. 'మన శంకరవరప్రసాద్ గారు చిత్రానికి ప్రేక్షక దేవుళ్లు చూపిస్తున్న ఆదరణ, అపూర్వమైన విజయాన్ని చూస్తుంటే నా మనసు కృతజ్ఞత భావనతో నిండిపోతోంది. నేను ఎప్పుడూ చెప్పేది నమ్మేది ఒక్కటే. నా జీవితం మీ ప్రేమాభిమానాలతో ముడిపడింది. మీరు లేనిదే నేను లేను. ఈ రోజు మళ్లీ అదే నిజమని మీరు నిరూపించారు. ఈ విజయం పూర్తిగా నా ప్రియమైన తెలుగు ప్రేక్షకులది, నా ప్రాణసమానమైన అభిమానులది, నా డిస్ట్రిబ్యూటర్లది, సినిమాకు ప్రాణం పెట్టి పనిచేసిన ప్రతీ ఒక్కరిది. ముఖ్యంగా దశాబ్దాలుగా నా వెంట నిలబడి ఉన్నవారందరిది. వెండితెర మీద నన్ను చూడగానే మీరు వేసే విజిల్స్, చప్పట్లే నన్ను నడిపించే శక్తి. రికార్డులు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ, మీరు నాపై కురిపించే ప్రేమ మాత్రం శాశ్వతం. ఈ బ్లాక్‌బస్టర్ విజయం వెనుక ఎంతో కృషి చేసిన మా దర్శకుడు హిట్ మెషీన్ అనిల్ రావిపూడికి, నిర్మాతలు సాహు, సుస్మితలకు, అలాగే మొత్తం టీమ్ అందరికీ, నాపై మీరందరూ చూపిన అచంచలమైన నమ్మకానికి ధన్యవాదాలు. ఈ సంబరాన్ని అలాగే కొనసాగిద్దాం. మీ అందరికీ ప్రేమతో... లవ్ యూ ఆల్. మీ చిరంజీవి' అని పేర్కొన్నారు.



## 'జన నాయగన్' తీర్పు రిజర్వ్

విజయ్ కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందిన 'జన నాయగన్' విడుదల మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మూవీ విడుదల, సెన్సార్ సర్టిఫికెట్ విషయంలో మంగళవారం మద్రాసు హైకోర్టులో వాదనలు జరిగాయి. దాదాపు మూడు గంటలకు పైగా సుదీర్ఘ వాదనలు జరగ్గా, చీఫ్ జస్టిస్ మహీంద్ర మోహన్ శ్రీవాత్సవ, జస్టిస్ జి అరుళ్ మురుగన్ నేతృత్వంలో డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. గతంలో 'జన నాయగన్'కు ఊరటనిస్తూ యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. వాటిని సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్) డివిజన్ బెంచ్‌కు వెళ్లింది. మంగళవారం సీబీఎఫ్‌సీ తరపున అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఏఆర్ఎల్ సుందరేశన్ తన వాదనలు వినిపించారు. కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి బోర్డుకు సమయం ఇవ్వలేదని, అలాగే, సినిమాను మరోసారి సమీక్షించేందుకు రివిజన్ కమిటీకి పంపాలని ఇచ్చిన సమాచారాన్ని నిర్మాతలు సవాల్ చేయలేదన్నారు. దీనిపై సీనియర్ న్యాయవాది సతీశ్ పరాశరన్ వాదనలు వినిపిస్తూ, యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న తర్వాత బోర్డులోని ఒక సభ్యుడి అభిప్రాయం మేరకు సీబీఎఫ్‌సీ తన నిర్ణయాన్ని మార్చుకుందన్నారు. మెజార్టీ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సి పోయి, మైనార్టీ నిర్ణయాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్నారని న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. సీబీఎఫ్‌సీ అభ్యంతరాల మేరకు నిర్మాతలు సినిమాలోని సన్నివేశాలను తొలగించారన్నారు. అయితే, డిలీట్ చేసిన సన్నివేశాలను మళ్లీ జోడించి, ఆ తర్వాత వాటినే మళ్లీ తొలగించాలని వాళ్లు కోరుకుంటున్నారని, ఇది వివాదం కాదని, సర్టిఫికెట్ ఇవ్వకుండా సినిమాను అటూ ఇటూ తిప్పే కార్యక్రమమని పరాశరన్ కోర్టుకు తెలిపారు. దాదాపు మూడు గంటల పాటు సాగిన సుదీర్ఘ వాదనల అనంతరం మద్రాసు హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

## రెండో సారి అట్లీ భార్య ప్రెగ్నెంట్



తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ, ఆయన భార్య ప్రియా మరోసారి తమ అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే తాము మరోసారి పేరెంట్స్‌గా మారుతున్నట్లు వారు ఈ స్వీట్ న్యూస్ అనౌన్స్ చేశారు. ఇప్పటికే ఓ బాబుకి తల్లిదండ్రులైన ఈ స్టార్ కపుల్ ఇప్పుడు రెండోసారి తమ ప్రెగ్నెన్సీ న్యూస్‌ను అధికారికంగా షేర్ చేశారు. తమ కుటుంబంలో మరో కొత్త మెంబర్ రాబోతున్నారని.. దీంతో తమ ఫ్యామిలీ కంప్లీట్ హ్యాపినెస్‌తో నిండనుందని వారు తమ సంతోషాన్ని వెల్లడించారు. ఇక ఈ విషయాన్ని కొన్ని ఫోటోల ద్వారా ఈ స్టార్ కపుల్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న అభిమానులు సోషల్ మీడియా వేదికగా తమ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే, అట్లీ ప్రస్తుతం ది మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌గా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో రూపొందిస్తున్నారు.



### విశేషాలివీ..

ఫిగర్ స్కేటింగ్‌ను ఈసారి మొదటిసారిగా ఖేలో ఇండియా వింటర్ గేమ్స్‌లో చేర్చారు.

అథ్లెట్లు, కోచ్‌లతో కలిపి 1060 మంది ఈ క్రీడల్లో పాల్గొంటున్నారు. ఇందులో 480 మంది అథ్లెట్లు తమ ప్రతిభను చాటనున్నారు.

లేహ్‌లోని ఎన్డీఎస్ స్టేడియం, గుపుఖ్ చెరువు , లడఖ్ స్కౌట్స్ రెజిమెంటల్ సెంటర్ రింక్ వంటి మూడు వేదికల్లో పోటీలు జరుగుతాయి.

## ఖేలో ఇండియా గేమ్స్

# ఘుయా

లడఖ్‌లోని నవాంగ్‌లో అట్టహాసంగా వేడుకలు

ప్రారంభించిన లెఫ్టినెంట్ గవర్నర్





మంచు కొండల నడుమ, గడ్డకట్టే చలిలో క్రీడా నిప్పుకణికలు మెరిశాయి. ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ 6వ ఎడిషన్‌కు లడఖ్‌లోని నవాంగ్ డోర్జన్ స్టోబ్దాన్ స్టేడియం మంగళవారం వేదికైంది. కేంద్రపాలిత ప్రాంతం లడఖ్ వరుసగా మూడవసారి ఈ ప్రతిష్టాత్మక క్రీడలకు ఆతిథ్యం ఇస్తుండటం విశేషం. లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్తా ఈ క్రీడలను అధికారికంగా ప్రారంభించారు. సంప్రదాయ సంగీతం, నృత్య రూపకాలతో ప్రారంభోత్సవ వేడుకలు కనువిందు చేశాయి. ఈ సందర్భంగా ఆర్మీ ఎలెవన్, యూటీ లడఖ్ జట్ల మధ్య జరిగిన ప్రదర్శన ఐస్ హాకీ మ్యాచ్ ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ఈ సందర్భంగా కేంద్ర క్రీడా శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ లడఖ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. 'ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతతో భారతదేశంలో శీతాకాల క్రీడల భవిష్యత్తు హిమాలయాల నుంచి మొదలవుతోంది. వింటర్ గేమ్స్ ఇప్పుడు భారత క్రీడా వ్యవస్థలో అంతర్భాగమయ్యాయి. ఈసారి క్రీడలను రెండు విభాగాలుగా (లడఖ్‌లో ఐస్ స్పోర్ట్స్, గుల్మార్గ్‌లో స్నో స్పోర్ట్స్) నిర్వహించడం ద్వారా అథ్లెట్లకు అంతర్జాతీయ స్థాయి అనుభవం లభిస్తుంది' అని పేర్కొన్నారు.



## మోకాళ్ల సమస్య వల్లే రిటైర్మెంట్

**బ్యాడ్మింటర్ స్టార్ సైనా నెహ్వాల్**

భారత బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్ ఆటకు వీడ్కోలు పలికింది. గత రెండేళ్లుగా ఆటకు దూరంగా ఉన్న ఈ హైదరాబాద్ స్టార్.. సోమవారం తన రిటైర్మెంట్ విషయాన్ని ఖరారు చేసింది. మోకాళ్ల సమస్యే తన వీడ్కోలు నిర్ణయానికి ప్రధాన కారణమని తెలిపింది. రిటైరవుతున్నట్లు లాంఛనంగా ప్రకటించడం అవసరమని తాను భావించలేదని పేర్కొంది. భారత మహిళల బ్యాడ్మింటన్‌లో ఎన్నో అత్యుత్తమ విజయాలు సాధించి మార్గదర్శిగా నిలిచిన సైనా నెహ్వా.. ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో తన నిర్ణయాన్ని వెల్లడించింది. 'రెండేళ్ల కిందటే నేను ఆడటం మానేశా. నా అంతట నేను ఆటలోకి వచ్చా.. నా అంతట నేను నిష్క్రమిస్తున్నా. అందుకే ప్రత్యేకంగా రిటైర్మెంట్ ప్రకటిస్తున్నట్లు చెప్పడం అవసరం లేదనుకున్నా. ఇంకెంత మాత్రం ఆడగలిగే సామర్థ్యం లేనప్పుడు కథ ముగిసనట్లే. మరేం పర్వాలేదు' అని సైనా చెప్పుకొచ్చింది.

## సర్ కమిటీ ముందు షమీ హాజరు



భారత క్రికెటర్ మహమ్మద్ షమీ మంగళవారం సర్ కమిటీ ముందు హాజరయ్యారు. ఎన్నికల సంఘం పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా సవరణ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఎన్నికల అధికారుల ఆదేశాల ప్రకారం ఆయన సిర్ ఆఫీసర్ల ముందు ప్రత్యక్షమయ్యారు. దక్షిణ కోల్‌కతాలోని బిక్రంఘర్ ఏరియాలో ఉన్న ఓ స్కూల్‌కు షమీ వెళ్లాడు. షమీ నింపిన ఎన్యుమరేషన్ దరఖాస్తులో కొన్ని ఖాళీలు ఉన్నట్లు ఈసీ అధికారులు గుర్తించారు. దీంతో ఆయనకు సమన్లు జారీ చేశారు. ఆ నోటీసుల ప్రకారం క్రికెటర్ షమీ ఎన్నికల అధికారుల ముందు హాజరయ్యారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన షమీ.. కొన్నేళ్ల నుంచి కోల్‌కతాలో ఉంటున్నారు. క్రికెట్ కెరీర్ నిమిత్తం ఆయన తన అడ్రెస్ మార్చుకున్నారు. కోల్‌కతా మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న వార్డు నెంబర్ 93లో షమీ నివాసం ఉన్నది. ఇది రాశ్‌బిహారీ అసెంబ్లీ నియోజకవర్గం కిందకు వస్తుంది. కోచ్ సలహా మేరకు యుక్త వయసులోనే షమీ బెంగాల్‌కు వలస వెళ్లాడు.బెంగాల్ మాజీ రంజీ కెప్టెన్ సంబరన్ బంద్యోపాధ్యాయ శిక్షణలో బెంగాల్ అండర్-22కు షమీ ఆడాడు. బెంగాల్ జట్టు తరపున విజయ్ హజారే ట్రోఫీ ఆడిన షమీ గత హియరింగ్‌కు హాజరుకాలేదు. దీంతో ఆయన మంగళవారం అధికారుల ముందు షమీ హాజరయ్యారు.





# శ్రేయస్ వర్సెస్ ఇషాన్

**తొలి టీ20లో ఎవరికి చోటు.. నేడు కివీస్‌తో తొలి టీ20 మ్యాచ్**

న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో ఓటమిపాలైన భారత్.. ఐదు టీ20ల సిరీస్‌కు సిద్ధమైంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ముందు టీమిండియా ఆడుతున్న చివరి ద్వైపాక్షిక సిరీస్ ఇదే కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే మెగా టోర్నీకి సంబంధించిన కాంబినేషన్‌ను టీమిండియా మేనేజ్‌మెంట్ సిద్ధం చేసుకుంది. కానీ తిలక్ వర్మ గాయంతో దూరమవ్వడం తలనొప్పిగా మారింది. గాయంతో తిలక్ వర్మ న్యూజిలాండ్‌తో తొలి మూడు టీ20లకు దూరమైన సంగతి తెలిసిందే. అతని స్థానంలో శ్రేయస్ అయ్యర్‌ను సెలెక్టర్లు ఎంపిక చేశారు. టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా ఉన్న తిలక్ వర్మ ఫిట్‌నెస్ సాధించకపోతే.. ప్రత్యామ్నాయ ఆటగాళ్లు ఎవరా అనేది టీమ్‌మేనేజ్‌మెంట్ కనుగొనాల్సి ఉంది. అందుకు ఈ సిరీస్‌ను వాడుకోనుంది. దాంతోనే తిలక్ స్థానంలో ఎవర్ని ఆడిస్తారా అనేది చర్చనీయాంశమైంది. దేశవాళీ టీ20ల్లో సత్తా చాటి వచ్చిన ఇషాన్ కిషన్‌ను ఆడిస్తారా లేక ఐపీఎల్ 2025 సీజన్ తర్వాత టీ20 ఫార్మాట్‌కు దూరంగా ఉన్న అయ్యర్‌కు అవకాశం ఇస్తారా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో అయ్యర్ అద్భుత ప్రదర్శనతో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ చేర్చాడు. 175.07 స్ట్రైక్‌రేట్‌తో 604 పరుగులు చేశాడు. దాంతో అతన్ని టీ20 జట్టులోకి తీసుకోవాలని డిమాండ్ వినిపించింది. కానీ సెలెక్టర్లు పట్టించుకోలేదు. స్పిన్‌తో పాటు పేస్ బౌలింగ్‌ను అయ్యర్ సమర్థవంతంగా ఆడగలడు. అంతేకాకుండా నిలకడగా రాణించడం అతని స్పెషాలిటీ. షార్ట్ బాల్స్ సమస్యను కూడా అయ్యర్ అధిగమించాడు. అయితే కుడి చేతి వాటం బ్యాటర్ అయిన అయ్యర్.. లెఫ్టార్మ్ బ్యాటర్ అయిన తిలక్ వర్మకు సరైన ప్రత్యామ్నాం కాదు. ఇది అతనికి లోటుగా మారనుంది. టీమిండియా టాపార్డర్ మొత్తం రైట్ హ్యాండర్స్‌తో నిండి ఉన్న నేపథ్యంలో లెఫ్టార్మ్ బ్యాటర్‌కు ప్రాధాన్యత ఇస్తే ఇషాన్ కిషన్ తుది జట్టులోకి వస్తాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఇషాన్ కిషన్ రాణించకపోయినా.. ఇటీవల ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. కెప్టెన్‌గా జార్ఖండ్‌కు టైటిల్ అందించాడు. ఈ ప్రదర్శనతోనే బ్యాకప్ వికెట్ కీపర్, ఓపెనర్‌గా భారత టీ20 జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. ఇద్దరు వికెట్ కీపర్లను ఆడించడం అనవసరమని టీమ్‌మేనేజ్‌మెంట్ భావిస్తే అయ్యర్‌కు అవకాశం దక్కుతుంది. అలా కాకుండా టీ20 ప్రపంచకప్ జట్టులో భాగంగా ఉన్న ఇషాన్‌కే ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటే అయ్యర్‌కు నిరాశే ఎదురవుతుంది. తొలి మూడు మ్యాచ్‌ల్లోనే అందుబాటులో ఉన్న అయ్యర్ సామర్థ్యాన్ని పరీక్షించుకోవాలనుకుంటే ఇషాన్ కిషన్ బెంచ్‌కు పరిమితమవుతాడు.

## నితీశ్ మరో పాండ్యా: ఇర్ఫాన్



టీమిండియా యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిపై మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ ప్రశంసల జల్లు కురిపించాడు. జట్టులో అతను మరో హార్దిక్ పాండ్యా అవుతాడని కొనియాడాడు. న్యూజిలాండ్‌తో ఇండోర్ వేదికగా జరిగిన మూడో వన్డేలో నితీష్ కుమార్ రెడ్డి హాఫ్ సెంచరీతో రాణించాడు. విరాట్ కోహ్లితో కలిసి కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. బౌలింగ్‌లో వికెట్లు తీయనప్పటికీ గంటకు 135 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత్ ఓడినా.. నితీష్ కుమార్ రెడ్డి ప్రదర్శనపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తుంది. వన్డే ప్రపంచకప్ 2027 నేపథ్యంలో నితీష్ రెడ్డికి మరిన్ని అవకాశాలు ఇస్తామని కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. ఇర్ఫాన్ పఠాన్ సైతం నితీష్ కుమార్ రెడ్డికి మరిన్ని అవకాశాలు ఇవ్వాలని సూచించాడు. 'నితీష్ కుమార్ రెడ్డి సానుకూల ఆటను కనబరిచాడు. హాఫ్ సెంచరీతో రాణించాడు. వాషింగ్టన్ సుందర్ గాయపడటంతో రాజ్‌కోట్‌లో నితీష్ రెడ్డికి అవకాశం దక్కింది. అయితే అతన్ని తొలి మ్యాచ్ నుంచే తుది జట్టులో ఆడించాల్సింది. నితీష్ రెడ్డి పెద్ద షాట్లు ఆడటంతో పాటు స్పిన్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. అద్భుతంగా స్ట్రైక్ రొటేట్ చేశాడు. రెండు మ్యాచ్‌ల్లో కీలక భాగస్వామ్యాల్లో భాగమయ్యాడు. చాలా అలవోకగా భారీ షాట్స్ ఆడుతున్నాడు. అది పుల్ షాట్ అయినా.. స్ట్రైట్ షాట్ అయినా చాలా ఈజీగా బాదుతున్నాడు.

ఈవార్తలు
# ప్రజావాణి
సంపాదకీయం
www.evarthalu.com
నేటి ఈవార్తలు
బుధవారం 21-1-2026

# మార్కండేయుడు.. సంకల్పానికి ప్రతీక



భారతీయ ఆధ్యాత్మిక చరిత్రలో చిరంజీవులుగా పేరొందిన కొందరు మహనీయులలో మార్కండేయ మహర్షి అగ్రగణ్యుడు. అల్పాయుష్కుడిగా జన్మించి, అచంచలమైన శివభక్తితో కాలనే జయించి మృత్యుంజయుడుగా నిలిచిన మార్కండేయుని జన్మదినమే మార్కండేయ జయంతి. ఈ పర్వదినం కేవలం ఒక పురాణ పురుషుని స్మరించుకోవడం మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసం, భక్తి, సంకల్ప బలంతో అసాధ్యాన్ని సైతం సుసాధ్యం చేయవచ్చనే సత్యాన్ని చాటిచెప్పే సందర్భం.



గంగాధర్ బొమ్మకంటి,
చైర్మన్, ఈవార్తలు దినపత్రిక

మృకండు మహర్షి, మరుద్వతి దంపతులకు సంతానం లేకపోవడంతో వారు పరమశివుని గురించి ఘోర తపస్సు చేశారు. వారి తపస్సుకు మెచ్చిన భోళాశంకరుడు ప్రత్యక్షమై, సద్గుణాలు ఉండి 16 ఏళ్లు మాత్రమే జీవించే కుమారుడు కావాలా? లేక దుర్గుణాలతో వంద ఏళ్లు జీవించే కుమారుడు కావాలా? అని అడిగారు. ఉత్తమ సంస్కారం కలిగిన పుత్రుడే మిన్న అని భావించిన ఆ దంపతులు అల్పాయుష్కుడైన సద్గుణవంతుడినే కోరుకున్నారు. అలా జన్మించినవాడే మార్కండేయుడు. మార్కండేయుడు చిన్నతనం నుంచే సకల విద్యలను అభ్యసించి, ఉత్తమ శివభక్తుడిగా ఎదిగాడు. తన ఆయుష్షు ముగిసిపోతుందని తెలిసినా చలించలేదు. 16వ ఏట యమధర్మరాజు తన ప్రాణాలను తీసుకువెళ్లడానికి వచ్చినప్పుడు, మార్కండేయుడు శివలింగాన్ని ఆలింగనం చేసుకుని మృత్యుంజయ స్తోత్రంతో పరమేశ్వరుడిని ప్రార్థించాడు. భక్తుడిని రక్షించడానికి సాక్షాత్తూ పరమశివుడు లింగం నుంచి ఉద్భవించి, యముడిని నివారించి, మార్కండేయుడికి మార్కండేయ పురాణం ప్రకారం నిత్య యవ్వనాన్ని, చిరంజీవత్వాన్ని ప్రసాదించాడు.

### శాస్త్రీయ, సామాజిక దృక్పథం

మార్కండేయుని కథలో ఒక గొప్ప జీవన సూత్రం దాగి ఉంది. భయం మనిషిని మృత్యువు కంటే వేగంగా చంపేస్తుంది. కానీ మార్కండేయుడు మృత్యువు దరిచేరినప్పుడు భయపడకుండా, తన ఏకాగ్రతను దైవంపై (అంటే అంతర్లీనంగా ఉన్న ఆత్మశక్తిపై) లగ్నం చేశాడు. నేటి ఆధునిక కాలంలో ఒత్తిడి, ఆందోళనలతో సతమతమవుతున్న మానవాళికి మార్కండేయుని ధైర్యం ఒక దిశానిర్దేశం. సంకల్పం దృఢంగా ఉంటే ప్రకృతి సైతం మనకు దాసోహం అంటుందని ఈ గాథ నిరూపిస్తుంది. మార్కండేయుడు కేవలం భక్తుడు మాత్రమే కాదు, గొప్ప జ్ఞాని. ఆయన రచించిన (లేదా ఆయన పేరుతో ఉన్న) మార్కండేయ పురాణం అష్టాదశ పురాణాలలో ఒకటి. ఇందులో దేవీ మాహాత్మ్యం (దుర్గా సప్తశతి) అంతర్భాగంగా ఉంది. సృష్టి రహస్యాలు, ధర్మ సూత్రాలు, యోగ విద్యల సమాహారంగా ఈ పురాణం అలరారుతోంది. సమాజంలో శాంతి, సౌభాతృత్వం నెలకొనడానికి అవసరమైన నైతిక విలువలని ఇది బోధిస్తుంది. మార్కండేయ జయంతి అంటే కేవలం అభిషేకాలు, పూజలు మాత్రమే కాదు. మనలో ఉన్న భయాన్ని పోగొట్టుకుని, ఆత్మవిశ్వాసంతో జీవన పోరాటంలో ముందుకు సాగడమే అసలైన సందేశం. నమః శివాయ అనే పంచాక్షరీ మంత్రం కేవలం అక్షరాల కూర్పు కాదు, అది మనిషిని మృత్యు భయం నుంచి విముక్తుడిని చేసే ఒక మహత్తర శక్తి.




# వృద్ధులకు ఆర్థిక భద్రత!

గత కొన్ని దశాబ్దాలుగా బ్యాంకింగ్ వ్యవస్థపై నమ్మకంతో తమ జీవితకాలపు కష్టార్జితాన్ని దాచుకున్న సీనియర్ సిటిజన్లకు ప్రస్తుత డిపాజిట్ ఇన్సూరెన్స్ విధానం ఆందోళన కలిగిస్తోంది. సాధారణంగా పదవీ విరమణ పొందిన వారు తమ గ్రాట్యుటీ, పీఎఫ్ వంటి పొదుపు మొత్తాలను భవిష్యత్తు అవసరాల కోసం ఫిక్స్‌డ్ డిపాజిట్లలో భద్రపరుచుకుంటారు. అయితే ప్రస్తుతం ఉన్న డిపాజిట్ ఇన్సూరెన్స్ పరిమితి రూ.5 లక్షలకు మాత్రమే పరిమితం కావడం వల్ల, అంతకంటే ఎక్కువ మొత్తాన్ని డిపాజిట్ చేసిన వృద్ధులకు బ్యాంకు వైఫల్యాల సమయంలో తీవ్ర అన్యాయం జరుగుతోంది. ముఖ్యంగా సహకార బ్యాంకుల వైఫల్యాలు అనేకమంది వృద్ధుల జీవితాలను రోడ్డున పడేశాయి.



కాంతంశెట్టి లక్ష్మణ్ రావు
సీనియర్ మేనేజర్ (రిటైర్డ్),
ఇండియన్ బ్యాంక్-బెంగళూరు


ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో వడ్డీ రేట్లు క్రమంగా తగ్గుతుండటంతో వయోవృద్ధుల నెలవారీ ఆదాయం తగ్గిపోతోంది. ఇటువంటి క్లిష్ట సమయంలో వారు తమ పొదుపు మొత్తానికి భద్రత లేక ఆందోళన చెందడం బాధాకరం. రిజర్వ్ బ్యాంక్ ఉన్నతాధికారులు కూడా సూచించినట్లుగా, సీనియర్ సిటిజన్ల విషయంలో ఈ డిపాజిట్ ఇన్సూరెన్స్ పరిమితిని తీసివేసి, వారి పూర్తి డిపాజిట్ మొత్తానికి నూటికి నూరు శాతం భద్రత కల్పించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని బడ్జెట్ సమావేశాల్లో చర్చించి, పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లోని వృద్ధుల డిపాజిట్లకు పూర్తి స్థాయి రక్షణ కల్పించేలా నిర్ణయం తీసుకోవాలి. అదేవిధంగా, తరచూ వైఫల్యాలకు గురవుతున్న సహకార బ్యాంకులను మూసివేసి, వాటిలోని డిపాజిట్లను, రుణాలను ప్రభుత్వ రంగ బ్యాంకులకు బదిలీ చేయడం శ్రేయస్కరం. దీనివల్ల సామాన్యుల సొమ్ముకు భద్రత పెరగడమే కాకుండా, బ్యాంకింగ్ వ్యవస్థపై నమ్మకం బలపడుతుంది. మన దేశాభివృద్ధిలో భాగస్వాములైన వృద్ధులకు వారి చివరి దశలో ఆర్థిక భద్రత కల్పించడం సామాజిక న్యాయం మాత్రమే కాదు, ప్రభుత్వ కనీస బాధ్యత కూడా. సంపూర్ణ డిపాజిట్ ఇన్సూరెన్స్ కల్పించడం ద్వారానే మన సీనియర్ సిటిజన్లు గౌరవప్రదమైన, ఒత్తిడి లేని జీవితాన్ని గడపగలరు.

# ‘గాలి’ మాటలు.. ‘గాలి’ వార్తలు



నవీన్ పోగుల
ప్రధాన కార్యదర్శి, తెలంగాణ
ప్రైవేట్ ఉద్యోగుల ఫోరం

తెలంగాణలో మార్పు కోరుకున్న ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టారు. ఆరు గ్యారంటీలంటూ ఆర్భాటంగా ప్రచారం చేసిన హస్తం పార్టీ, అధికార పీఠం ఎక్కిన తర్వాత క్షేత్రస్థాయి సమస్యలను గాలికొదిలేసిందన్న విమర్శలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా వినిపిస్తున్నాయి. పాలనలో అనుభవం ఉందని చెప్పుకునే పాతతరం నేతలు, కొత్త ఉత్సాహంతో వచ్చిన యువ నాయకత్వం సమన్వయ లోపంతో కొట్టుమిట్టాడుతుండటం సామాన్యుడికి శాపంగా మారింది. ఎన్నికల ముందు ఇచ్చిన మహాలక్ష్మి, రైతు భరోసా, నిరుద్యోగ భృతి వంటి హామీలు అమలులో అడుగు ముందుకు పడటం లేదు. ఉచిత బస్సు ప్రయాణం వంటి కొన్ని పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, వాటి వల్ల తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైంది.



ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లపై పెరుగుతున్న ఒత్తిడి, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు ప్రభుత్వం అసమగ్ర ప్రణాళికకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. రైతులకు రుణమాఫీ విషయంలో పెడుతున్న నిబంధనలు, రైతు భరోసా పెట్టుబడి సాయం సకాలంలో అందకపోవడం వల్ల అన్నదాతలు మళ్ళీ అప్పుల ఊబిలోకి జారుకుంటున్నారు. ప్రభుత్వ ప్రాధాన్యాలు ఇప్పుడు ప్రజాక్షేమం కంటే రాజకీయ ప్రయోజనాల చుట్టూనే తిరుగుతున్నాయి. ఇతర పార్టీల నాయకులను చేర్చుకోవడం, పాత పథకాలకు పేర్లు మార్చడంపై ఉన్న శ్రద్ధ.. నిరుద్యోగుల కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించడంపై లేకపోవడం దురదృష్టకరం. గ్రూప్ పరీక్షల నిర్వహణలో గందరగోళం, నోటిఫికేషన్ల జాప్యంతో యువత వీధిన పడుతోంది. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపో వడంతో ప్రైవేటు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఆపేస్తున్నా, సర్కారులో చలనం లేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సాకుగా చూపుతూ సంక్షేమ పథకాలకు కోత విధించడం పాలకుల అసమర్థతను సూచిస్తోంది. అప్పుల గురించి శ్వేతపత్రాలు విడుదల చేసినంత వేగంగా, ఆదాయ వనరుల పెంపుపై దృష్టి సారించడం లేదు. వర్షకాలం వస్తే పట్టణాల్లో మురుగునీరు పొంగిపొర్లడం, గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాల కరువు వంటి సమస్యలు పాలకులకు పట్టడం లేదు. అధికారిక కార్యక్రమాలన్నీ కేవలం ప్రచారానికే పరిమితమవుతున్నాయి తప్ప, సామాన్యుడి గడప వరకు పలకరింపు వెళ్లడం లేదు. ప్రజాస్వామ్యంలో ప్రజావాణి పేరుతో అర్జీలు తీసుకోవడం మంచిదే, కానీ ఆ అర్జీలు పరిష్కారం కాకుండా కేవలం కాగితాలకే పరిమితమైతే అది ప్రజలను వంచించడమే అవుతుంది. ఇందిరమ్మ రాజ్యం అని నమ్మించి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్, ఇప్పుడు ప్రజల బాధలను గాలికి వదిలేసి రాజకీయ వ్యూహప్రతివ్యూహాల్లో మునిగిపోవడం ప్రజాస్వా మ్యానికి మంచిది కాదు. ఇప్పటికైనా పాలకులు తమ వైఖరి మార్చుకుని, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలపై దృష్టి పెట్టాలి. లేకపోతే, తిరుగుబాటు మొదలవ్వడానికి ఎంతో కాలం పట్టదు.

రచయితలకు ఆహ్వానం!

సమాజాన్ని మేల్కొల్పుదామా..
యువతకు మార్గం చూపుదామా..
విద్యార్థులకు మార్గదర్శనం చేద్దామా..
న్యాయ, వైద్య సలహాలు చెబుదామా..
వ్యాపార మెలకువలు నేర్పుదామా..
మీ జ్ఞానాన్ని పంచే ఆలోచనతో ఉన్నారా..

అయితే, మీ రచనలకు పదును పెట్టండి..
మీ అభిప్రాయాలను రాతగా మార్చండి..
‘ప్రజావాణి’ వేదికగా ప్రజలకు దగ్గరవ్వండి..
నేటి ‘ఈవార్తలు’ పత్రికతో మమేకమవ్వండి..
కథలు, కవితలు, వ్యాసాలు ఏవైనా..
మీ సొంత సమాచారం.. మీ బైలైన్‌తో..!



పంపాల్సిన చిరునామా:
మెయిల్: contact@evarthalu.com
వాట్సాప్ నంబర్: 9440455811

OWNED, PUBLISHED BY **BOMMAKANTI SHRAVAN KUMAR**, PRINTED BY SUNDAY PRINTING PRESS, #3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR - 522006, ANDHRA PRADESH. PUBLISHED AT #4-36, BALWANTHAPOOR, MALLIAL MANDAL, JAGITIAL DISTRICT - 505452, TELANGANA, EMAIL ID: contact@evarthalu.com, PHONE NUMBER: 9440455811, EDITOR: **BOMMAKANTI SHRAVAN KUMAR**, RNI REGD NO.: TGTEL/25/A1385. CORPORATE OFFICE: #1-5-431/20/4, JONNABANDA, OLD ALWAL, MEDCHAL MALKAJGIRI DISTRICT - 500010, TELANGANA. Landline: 040-35673004.